ప్రజాశక్తి

శనివారం 24 డిసెంబర్ 2022 8 పేజీలు





గుంటూరు పల్నాడు

పింఛన్ల వడపోత

- గుంటూరు, పల్నాడు జిల్లాల్లో 16 వేల మందికి తాఖీదులు
- అర్హత నిరూపించుకోకపోతే జనవరిలో సొమ్ములు రానట్టే

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో సామాజిక పింఛన్ల కోత కొనసాగుతోంది. వికలాంగులు, వృద్ధులు, వితంతువు, ఒంటరి మహిళలకు సంబంధించిన పింఛన్లపై సూక్ష్మస్థాయి పరిశీలన కొనసాగుతోంది. వచ్చే నెల ఒకటో తేదీ నుంచి పింఛన్ల సొమ్ము రూ.2500 నుంచి రూ.2750కు పెంచుతున్న ప్రభుత్వం లబ్ధిదార్ల సంఖ్యను కుదించేందుకు పలు రూపాల్లో యత్నిస్తోందనే విమర్శలు వస్తున్నాయి.


తాజా సమాచారం ప్రకారం గుంటూరు జిల్లాలో 2,49,825 మంది పింఛనుదారులు ఉండగా వీరికి రూ.63.46 కోట్లు డిసెంబరులో పింఛనుగా అందించారు. పల్నాడు జిల్లాలో 2,63,777 మందికి రూ.67.45 కోట్లను అందించారు. రెండు జిల్లాల్లో కలిపి 5,13,602 మందికి రూ.130.91 కోట్ల అందిస్తున్నారు. వీరిలో 16 వేల మందికి అనర్హత నోటీసులు వచ్చాయి.

ఈనెల 20 నుంచి కొన్ని పింఛన్ల తొలగింపు ప్రక్రియను చేపట్టారు. బియ్యం కార్డులో ప్రభుత్వం నిబంధనలకు భిన్నంగా ఒక్క సభ్యుడున్నా కార్డును పెండింగ్‌లో ఉంచుతున్నారు. తద్వారా పింఛను నిలిచిపోతోంది. గుంటూరు అరండల్‌పేటకు చెందిన సిహెచ్ శారద అనే వికలాంగురాలి భర్తకు నాలుగు చక్రాల గూడ్సు రవాణా చేసే వాహనం ఉందని పింఛను నిలిపివేశారు. తాడికొండకు చెందిన వికలాంగురాలు సత్యవతి తల్లికి ప్రభుత్వ కుటుంబ పింఛను రూ.10 వేలు దాటి వస్తుందని ఆమెకు పింఛను నిలిపేశారు. వెయ్యి చదరపు అడుగుల లోపు ఇల్లుంటేనే బియ్యం కార్డు కొనసాగుతుందని, అంతకంటే ఎక్కువ విస్తీర్ణం కలిగిన స్థలంలో ఇల్లు ఉన్నా కార్డు రద్దు చేస్తున్నారు. సాధారణంగా 300 యూనిట్లు దాటి విద్యుత్ బిల్లు వచ్చినా, సొంత కారు ఉన్నా, ఆదాయం పన్ను లేక జిఎస్‌టి రిటర్ను కలిగి ఉన్నా, ప్రభుత్వ పెన్షనర్ కార్డులో ఉన్నా, 5 ఎకరాల మెట్ట, రెండున్నర ఎకరాల మాగాణి భూమి ఉన్నా, వెయ్యి చదరపు అడుగుల కంటే ఎక్కువ స్థలం ఉన్నా రేషన్ కార్డులను తొలగిస్తున్నారు.

కార్డును పెండింగ్‌లో పెట్టి పింఛనును నిలుపుదల చేసే ప్రక్రియ కొంత కాలంగా కొనసాగుతోంది. ఒక కుటుంబానికి ఒకే పింఛను విధానం వల్ల కూడా సామాజిక పింఛన్లు నిలిపివేస్తున్నారు. ఆయా శాఖల వద్ద లబ్ధిదారులకు సంబంధించిన వివరాలతో సాంకేతిక తప్పిదాల వల్ల నిబంధనలకు విరుద్ధంగా నమోదైనా వాటిని అధికారులు పట్టించుకోవడం లేదు. నాలుగు చక్రాల వాహనం తమ పేరున ఉన్నా తాము వినియోగించుకోవడం లేదని నిరూపించుకోవాల్సిన బాధ్యత బియ్యం కార్డులపై ఉంటోంది.

అద్దె నివాసంలో ఉన్నా 300 యూనిట్లు విద్యుత్ వినియోగం

▶ 2లో



తాడేపల్లిలో ఉప్పు కోటేశ్వరమ్మ అనే వృద్ధురాలికి అధికారులు ఇచ్చిన నోటీసు

మున్సిపల్ కమీషనర్ గారి కార్యాలయము
తాడేపల్లి మునిసిపాలిటి మున్సిపాలిటి
గుంటూరు జిల్లా
తేది : 21/12/2022

ఆర్.సి. సెం నోటీసు / పించన్ నెంబర్ : 107894300

నోటీసు

శ్రీ/శ్రీమతి/కుమారి : ఉప్పు కోటేశ్వరమ్మ అను మీరు : 107894300 పింఛన్ నెంబర్ ద్వారా వృద్ధాప్య పింఛన్ ను ౧౨వ వార్డు వార్డు తాడేపల్లి మునిసిపాలిటి మునిసిపాలిటి, లో పొందుచున్నారు. మీ యొక్క వ్యక్తిగత/ కుటుంబ వివరాలను పరిశీలించిన పిదప ,G.O.M No 174 పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ,తేది 13-12-2019 ప్రకారం మీరు ఈక్రింద పేర్కొన్న కారణాల వలన పింఛన్ కు అనర్హులుగా గుర్తించడమైనది .కావున మీ యొక్క పించన్ ను తాత్కాలికముగా నిలుపుదల చేయడమైనది.

మీ యొక్క గృహ విద్యుత్ వినియోగము 300 యూనిట్లు కన్నా ఎక్కువగా ఉన్నది.
SERVICE No:9211506003967,9211506004567,9211506004904,

ఈ నోటీసు అందిన తేది నుండి 15 రోజులలో మీ యొక్క వివరణ ఈ కార్యాలయమునకు వ్రాత పూర్వకముగా తెలియజేస్తూ దానికి సంబంధించిన పత్రము సమర్పించవలసినదిగ కోరడమైనది. మీరు మీ పింఛన్ అర్హత ను తగు ఆధారములతో నిరూపించుకోని యెడల మీ పింఛన్ శాశ్వతముగా రద్దు చేయుబడునని తెలియచేయడమైనది.

మున్సిపల్ కమీషనర్

టు
శ్రీ/శ్రీమతి/కుమారి : ఉప్పు కోటేశ్వరమ్మ
౧౨వ వార్డు వార్డు
తాడేపల్లి మునిసిపాలిటి మున్సిపాలిటి
గుంటూరుజిల్లా

(THIS NOTICE SYSTEM GENERATED.SIGNATURE NOT REQUIRED)



గుంటూరులో

సమస్యలపై ఆర్టీసీ ఉద్యోగుల ధర్నా

- పిఆర్‌సి, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ తదితర బకాయిల కోసం డిమాండ్
- గుంటూరు, నరసరావుపేట ఆర్టీసీ బస్టాండ్ల వద్ద నిరసన

ప్రజాశక్తి - గుంటూరు, నరసరావుపేట

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశాక తమ పరిస్థితి పెనం నుండి పొయ్యిలో పడ్డట్టయ్యిందని కార్మికులు ఆవేదన వెలిబుచ్చారు. ఆర్టీసీ ప్రభుత్వ రంగంలో కొనసాగితే తమకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు లభిస్తుందని పిఆర్‌సి, పెన్షన్ సౌకర్యం లభిస్తుందని కార్మికులు భావించినా అందుకు భిన్నంగా పరిస్థితులున్నాయని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యుఎఫ్) రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిప్రసాద్, సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు గుంటూరు విజయ్‌కుమార్ అన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం కోసం కార్మికులు గుంటూరు, పల్నాడు జిల్లా కేంద్రాలైన గుంటూరు, నరసరావుపేటలో శుక్రవారం ధర్నాలు చేపట్టారు. ఆర్టీసీ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న పిఆర్సీ బకాయిలు, మూడేళ్ల లీవ్ ఎన్‌క్యాష్ మెంట్, ఇతర బకాయిలన్నింటినీ తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు గుంటూరులోని ఎన్‌టిఆర్ ఆర్‌టిసి బస్టాండ్‌లో, నరసరావుపేటలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిరసన చేపట్టారు. నరసరావుపేటలో ఎస్‌డబ్ల్యుఎఫ్, అఖిలపక్షం నాయకులు, కార్మికులు స్థానిక సిఐటియు కార్యాలయం నుండి ఆర్టీసీ డిపో వరకూ నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం డిపిటిఐ

▶ 2లో



నరసరావుపేటలో

నీటి మీటర్లు వద్దేవద్దు

- కేంద్ర విధానాలనే అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

పేజీ 8

చలో మాచర్ల భగ్నం

పలువురు టిడిపి నేతలు అరెస్టు, విడుదల

వార్త మెయిన్‌లో

ఐపిఎల్ టోర్నీలో పాతమల్లాయపాలెం కుర్రోడు

సిఎస్‌కెకు జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్న రషీద్

ప్రజాశక్తి - ప్రత్తిపాడు



మండలంలోని పాతమల్లాయపాలేనికి చెందిన క్రికెటర్ షేక్ రషీద్ ఐపిఎల్‌లోనూ తన ప్రతిభను చూపనున్నారు. శుక్రవారం నిర్వహించిన వేలంలో రషీద్‌ను రూ.20 లక్షలకు చెన్నయ్ సూపర్ కింగ్స్ (సిఎస్‌కె) దక్కించుకుంది. రషీద్ గతంలో అండర్-19 ప్రపంచ కప్‌లో భారత జట్టు తరుపున ప్రాతినిధ్యం వహించడంతోపాటు వైస్‌కెప్టెన్‌గానూ వ్యవహరించాడు. తన ప్రతిభతో తాజాగా ఐపిఎల్‌కూ ఎంపికవడంపై తల్లిదండ్రులతోపాటు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

ప్రతిరోజూ వెయ్యి టన్నుల ధాన్యం కొనుగోలుకు చర్యలు 7లో

కౌలుపై ఇదిగో.. అదిగో..

'విచారణలో ఉన్న వాటిని మినహాయించి మిగిలిన అసైన్డ్ భూములకు మూడు నాలుగు రోజుల్లో కౌలు చెల్లిస్తాం..' అని జులై 4వ తేదీన రాజధానిలోని దొండపాడు సమీపంలోని పిచికలపాలెం జోన్-4 లో మౌలిక సదుపాయాల కల్పనకు శంకుస్థాపన సందర్భంగా సిఆర్‌డిఎ కమిషనర్ వివేక్ యాదవ్ చెప్పిన మాట ఇది.

'మొత్తం అసైన్డ్ రైతులు 3,139 మంది కాగా భూమి విస్తీర్ణం 2,689 ఎకరాలుగా ప్రభుత్వం పేర్కొంది. అసైన్డ్ భూములను 6 కేటగిరీలుగా విభజించామని, వాటిలో 4, 6 కేటగిరికి సంబంధించి 667 మంది రైతులకు చెందిన 381.49 ఎకరాలకు కౌలు చెల్లించబోమని చెప్పింది. మిగిలిన 2,308.36 ఎకరాలకు సిఐడి విచారణ పూర్తయ్యాక కౌలు చెల్లిస్తామని కొద్ది నెలల క్రితం ప్రభుత్వం ప్రకటించింది.

- రాజధానిలో నేటికీ అందని అసైన్డ్ కౌలు..
- విచారణ పేరుతో కౌలు చెల్లింపులో జాప్యం

ప్రజాశక్తి - తుళ్లూరు

అసైన్డ్ రైతులకు కౌలు చెల్లింపు అంశంపై ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు, అధికారులు చెబుతున్న మాటలు ఆచరణలో అమలుకు నోచడం లేదు. ఏడాదికి ఒకసారి చెల్లించాల్సిన కౌలు ఏడాదిన్నర గడిచినా అతీగతి లేదని రాజధాని గ్రామాల్లోని దళితులు, పేదలైన అసైన్డ్ రైతులు మండిపడుతున్నారు. ఉన్న కొద్దిపాటి అసైన్డ్ భూములను రాజధాని నిర్మాణానికి ఇచ్చామని, మే నెలలో చెల్లించాల్సిన కౌలు డిసెంబర్ పూర్తవుతున్నా నేటికీ అందలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కౌలు చెల్లింపుపై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కౌలు విషయం పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్లానని.. అంతకన్నా ఏమి చేయగలనని లింగాయపాలెం, ఉద్ధండరాయునిపాలెంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారని, దీనిని బట్టి కౌలు చెల్లింపుపై ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంతో వ్యవహరిస్తోందో

▶ 2లో

పోరాట ఫలం

పారిశుధ్య కార్మికులకు రెండు నెలల జీతాలు చెల్లింపు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని పారిశుధ్య కార్మికుల పోరాట ఫలితంగా రెండు నెలల జీతాన్ని కార్మికుల ఖాతాలో సిఆర్‌డిఎ అధికారులు శుక్రవారం జమచేశారు. రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు గురువారం చేపట్టిన చలో విజయవాడ - సిఆర్‌డిఎ కార్యాలయం ముట్టడి సందర్భంగా ఇచ్చిన హామీకి అనుగుణంగా సిఆర్‌డిఎ అధికారులు రాజధాని 29 గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు రెండు నెలల పెండింగ్ జీతాలను ఏజెన్సీ ద్వారా వారి ఖాతాల్లో జమ చేయించినట్లు రాజధాని ఏరియా పారిశుధ్య

▶ 2లో

సీతారామయ్య, జయనిర్మలకు రంగస్థల పురస్కారాలు

ప్రజాశక్తి- తెనాలిరూరల్

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారథ్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాలలో భాగంగా శుక్రవారం స్థానిక కొత్తపేటలోని ఎన్వీవో కళ్యాణమండపంలో నిర్వహించిన కార్యక్రమంలో బాపట్ల జిల్లా పర్చూరుకు చెందిన ప్రముఖ రంగస్థలం నటులు కారుమూరి సీతారామయ్య, హైదరాబాదుకు చెందిన రంగస్థల నటి జయ నిర్మలకు ఎన్టీఆర్ శతాబ్ది రంగస్థల పురస్కారాలను అందించారు. కార్యక్రమంలో సినీ మాటలు రచయిత బుర్ర సాయి యాదవ్, షేక్ జానీ భాష, అలపర్తి వెంకటేశ్వరరావు, దొంతగాని శ్రీనివాసరావు, ఆరాధ్యుల కోటేశ్వరరావు, కొల్లి మోహనరావు, కఠెవరపు నిర్మల కుమారి పాల్గొన్నారు. సభా కార్యక్రమానికి ముందు పట్టణానికి చెందిన శ్రీ లక్ష్మి కూచిపూడి నృత్య కళా కేంద్రం శిక్షకులు ఏ వెంకటలక్ష్మి బృందం సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు.

పింఛన్ల వడపోత

(మొదటి పేజీ తరువాయి)

కనుక ఈ ఇంటికి వస్తే తప్పని సరిగా ఈ బిల్లు తమది కాదని నిరూపించుకోవాలి. ఈ నేపథ్యంలో ఆరు అంచెల తనిఖీలో నిబంధనలకు విరుద్ధంగా ఉంటే అలాంటి వారికి తాఖీదులు ఇచ్చి వాలంటీర్లు కారణాలు తెలియజేస్తున్నారు. ఎవరికైనా అర్హత ఉండి పొరపాటుగా నమోదై ఉంటే అలాంటి వారు తమ పింఛను పొందేందుకు అర్హులమని నిరూపించుకుంటే యథాతథంగా కొనసాగుతుందని అధికారులు చెబుతున్నారు. అలా కాకుండా తాఖీదుల్లో పేర్కొన్నట్టుగా ఉండి అనర్హులుగా ఉంటే పింఛను రద్దు అవుతుందని అధికారులు తెలిపారు.

గుంటూరు, పల్నాడు జిల్లాలో 16 వేల పింఛన్లు తొలగింపునకు నోటీసులు ఇచ్చారు. అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలియజేయాలని లేదంటే నోటీసుకు అంగీకారం తెలపాలని వాలంటీర్లు కోరుతున్నారు. ఆయా సచివాలయాలకు చెందిన సంక్షేమ కార్యదర్శుల ద్వారా వాలంటీర్లు నోటీసులు అందజేస్తున్నారు. ఇప్పటికే ఫోన్ల ద్వారా ఫలానా కారణం చేత పింఛను నిలిపేస్తున్నామని, అభ్యంతరాలుంటే తెలియజేయాలని మెసెజ్‌లు పంపుతున్నారు. ఈనెల 25లోగా అర్హత నిరూపించుకోకపోతే వచ్చేనెల నుంచి పింఛన్లు రద్దయినట్టుగా భావించాలని అధికారులు తెలిపారు.

కౌలుపై ఇదిగో.. అదిగో..

(మొదటి పేజీ తరువాయి)

అర్థమవుతోందని అసైన్డ్ రైతులు వాపోతున్నారు.

ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, కౌలు కూడా చెల్లించకపోతే పేదలు ఎలా బతకాలని ప్రశ్నిస్తున్నారు. వివాదాలలో ఉన్న అసైన్డ్ భూములను మినహాయించి మిగిలిన వాటికి కౌలు చెల్లించడానికి ఎంత కాలం పడుతుందని నిలదీస్తున్నారు. ప్రభుత్వం వైఖరి చూస్తుంటే కౌలు ఎప్పటికీ అందుతుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొందని అంటున్నారు. రాజధానికి భూములు ఇవ్వడంతో పొలం పనులు లేవు.. రాజధాని నిర్మాణం నిలిపి వేయడంతో రోడ్లు, భవన నిర్మాణాలు లేకుండా పోయాయి.. ప్రభుత్వం కౌలు కూడా ఇవ్వకపోతే కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రశ్నిస్తున్నారు. ఇదిగో..అదిగో అంటూ మభ్యపెట్టే ధోరణి మానుకుని కౌలు సత్వరమే కౌలు చెల్లించాలని అసైన్డ్ రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

పోరాట ఫలం

(మొదటి పేజీ తరువాయి)

కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు ఎం.రవి, అధ్యక్షులు చెరుకూరి సుశీల, కార్యదర్శి రాచూరి వేణు, సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.భాగ్యరాజు శుక్రవారం ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఐక్యంగా పోరాడి క్రిస్మస్‌కు ముందే జీతాలు సాధించుకున్న కార్మికులకు అభినందనలు తెలిపారు. జనవరి నుండి కూడా రాజధాని పారిశుధ్య కార్మికులను కొనసాగిస్తామని సిఆర్‌డిఎ అధికారులు ప్రకటించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం, సిఆర్‌డిఎ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సెక్రటేరియట్ వద్ద నిరసనలు చేపడతామని పేర్కొన్నారు. కార్మికుల పని గ్యారంటీ కోసం చేసే ఆందోళనకు రాజధాని గ్రామాల ప్రజలు మద్దతు తెలపాలని కోరారు.

సుపరిపాలనపై జిల్లా అధికారులకు వర్క్‌షాప్

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ 19 నుండి 25 వరకు జిల్లాలో సుపరిపాలన వారోత్సవం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ హాల్లో వారోత్సవాలలో భాగంగా జిల్లా అధికారులకు ఏర్పాటు చేసిన వర్క్ షాప్ లో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, పూర్వ జిల్లా కలెక్టర్, రాష్ట్ర వాల్మీకి, బోయ కమిషన్ చైర్మన్ ఐ. శామ్యూల్ ఆనంద్ కుమార్‌తో కలసి పాల్గొన్నారు. కలెక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ సుపరిపాలనపై కేంద్రం జారీ చేసిన సూచనలు రాష్ట్రంలో, జిల్లాలో ఇప్పటికే అమలు చేస్తున్నట్లు తెలిపారు. శామ్యూల్ ఆనంద్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన 2047 నాటికి రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది భారత దేశంలోనే మొదటి స్థానం సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.కర్బన్ ఉద్గారాలను తగ్గించేందుకు ప్రకృతి



మాట్లాడుతున్న శామ్యూల్ ఆనంద్‌కుమార్

వ్యవసాయాన్ని మరింతగా చేపట్టాల్సి ఉందని, ఎరువులు, క్రిమిసంహారకాలు వంటివి పూర్తిగా తగ్గించాల్సి ఉందన్నారు. భావితరాలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఇప్పటి నుండే అన్ని విధాల జాగ్రత్తలను చేపట్టాలన్నారు. డిప్యూటీ కలెక్టర్ సాయిశ్రీ, డిప్యూటీ కలెక్టర్ మోవిడి వాణి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ యుగంధర్ కుమార్, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మనోరంజని, జిల్లా అగ్రికల్చర్ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు, రిటైర్డ్ సీటీఓ కన్నా పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డీఆర్ఓ కె.చంద్రశేఖరరావు, జెడ్పీ సీఈఓ శ్రీనివాస రెడ్డి, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్.ఈ సురేష్ అధికారులు పాల్గొన్నారు.



రోడ్డు విస్తరణ బాధితులకు పరిహారం కోసం వినతి

ప్రజాశక్తి-గుంటూరు

రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు తక్షణమే నష్ట పరిహారం చెల్లించాలని కోరుతూ తాడికొండకు చెందిన బాధితులు కలెక్టర్‌ను కోరారు. శుక్రవారం ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ సమక్షంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. తాడికొండలో 2016లో సిఎం, మంత్రులు సచివాలయానికి వెళ్లటానికి చేపట్టిన రోడ్డు విస్తరణలో సుమారు 400 మంది స్థలాలు, ఇళ్లు కోల్పోయామన్నారు. కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా ఉన్నపళంగా ఇళ్లు తొలగించారన్నారు. పరిహారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం లేదన్నారు. పాక్షికంగా ఇళ్లు కోల్పోయిన ఇళ్లకు రిపేర్లకు అప్పులు చేశామని, వాటికి వడ్డీలు కడుతున్నామని వాపోయారు. ప్రస్తుతం నష్టపరిహారం ఇవ్వటానికి తహశీల్దార్ నుండి ఆర్‌డిఒకు ప్రతిపాదనలు అందాయని, కావున కాలయాపన జరగకుండా చూడాలని కోరారు. ఆర్ అండ్‌బి జాబితా ప్రకారం 244 మందికి కట్టుబడులకు, తహశీల్దారు జాబితా ప్రకారం స్థలాలకు 276 మందికి నష్టపరిహారం రావాల్సి ఉందని, తక్షణమే ఇప్పించాలని బాధితులు కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో పి.జనార్ధనరావు, రాజకుమారి తదితరులున్నారు.

సమస్యలపై ఆర్టీసీ ఉద్యోగుల ధర్నా

(మొదటి పేజీ తరువాయి)

వి.శ్రీనివాసరావుకు వినతిపత్రం ఇచ్చారు.

గుంటూరులో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిప్రసాద్ మాట్లాడుతూ ఇహెచ్‌యస్ విధానం వలన ఆర్టీసీ ఉద్యోగులకు సరైన వైద్యం అందట్లేదని, పాత పద్ధతిలో పరిమితి లేని వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలని, అద్దె బస్సులు కాకుండా ఆర్టీసీ ద్వారానే బస్సులు కొనుగోలు చేయాలని, విద్యుత్ బస్సులు సబ్సిడీ ఆర్టీసీలకే ఇవ్వాలని, ఆర్టీసిలో తక్షణమే నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమం నిర్మించి ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి టి.వి.జి.రవిశంకర్ మాట్లాడుతూ ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం తర్వాత ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాకపోగా, మరింత పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇపికె, కెఎంపిఎల్ పేరుతో వత్తిడి పెరిగిందని, అన్ని స్థాయిల్లో అధికారులు, సూపర్‌వైజర్లు, ఉద్యోగులు వత్తిడి ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆర్టీసీ స్థలాలు అన్యాక్రాంతం కానివ్వబోమని, ప్రతి గ్రామానికీ బస్సు నడపాలని కోరారు. 2023 పిఆర్సీ కమిషన్ వెంటనే నియమించి సకాలంలో పిఆర్సీ అమలు చేయాలని కోరారు. ఆర్టీసీ ఉద్యోగులకు రైల్వే, సింగరేణిలో వలనే బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమోషన్ తీసుకున్న వారందరికీ నిలిపివేసిన వేతన సవరణ తక్షణమే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల ఓటి, ఇతర అలవెన్సులు అన్నీ తక్షణం చెల్లించాలని, ఓటి బస్ క్యాష్ నుండి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు జి.రామకష్ణరావు, ఉపాధ్యక్షులు ఆర్.శ్రీనివాసరావు, ఎంఎస్ఎస్.రావు ఉద్యోగులు పాల్గొన్నారు.

నరసరావుపేట నిరసనలో విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఆర్టీసీ సిబ్బంది కార్మికులు కాదు.. ఉద్యోగులంటూ సమస్యలపై ప్రశ్నించకుండా గొంతు నొక్కుతోందని, అయితే ఉద్యోగులుగా కల్పించాల్సిన సౌకర్యాలు, లబ్ధిమాత్రం చేకూరలేదని విమర్శించారు. ప్రభుత్వలో విలీనం చేశాక ఆర్టీసీ ఆస్తులు, అప్పులు ఏమిటో లెక్కలే తేల్చలేదని, ఆర్టీసీకి వస్తున్న ఆదాయాన్ని బడ్జెట్లో కలుపుకొని కార్మికులకు మాత్రం మొండిచేయి చూపుతున్నారని అన్నారు. బస్సు ఛార్జీలు పెంచినా కార్మికులను కుదించారని, కొత్త పోస్టులు భర్తీ చేయడం లేదని మండిపడ్డారు. పాత బస్సులను రిపేర్లు చేసి నడుపుతుంటే గ్యారేజ్‌లో కూడా సరైన కార్మికులు పెట్టడం లేదని, స్క్రాప్ బస్సులను నడపలేక డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్మికులకు మద్దతుగా గత ప్రభుత్వం ఇచ్చిన రాతపూర్వక ఒప్పందాలను అమలు చేయాలని, పాత హెచ్ఆర్ అని కొనసాగించాలని డిమాండ్ చేశారు. సమస్యలపై ప్రభుత్వ వైఖరి ఇదేవిధంగా కొనసాగితే అన్ని సంఘాలను కలుపుకొని జెఎసిగా ఏర్పడి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ డిపో అధ్యక్షులు కె.రామారావు మాట్లాడుతూ ఓటీలకు నాలుగు నెలలుగా చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని, విద్యుత్ బస్సులకు కేంద్రం ఇచ్చిన సబ్సిడీని నేరుగా ఆర్టీసీలకే ఇవ్వాలని, 2017 వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని, ఎస్ఆర్‌బిఎస్, ఎస్‌బిటి డబ్బులను చెల్లించాలని కోరారు. గతుకుల రోడ్ల వల్ల మార్గమధ్యలో బస్సులు ఆగిపోతే సూపర్‌వైజర్, గ్యారేజ్ సిబ్బందిని బాధ్యులను చేసే విధానం మానుకోవాలన్నారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఇదిలా ఉండగా కార్మికుల నిరసనకు వివిధ సంఘాలు మద్దతు తెలిపారు. నిరసనలో నాయకులు ఎన్.కోటేశ్వరావు, డి.శివకుమారి, సిలార్ మసూద్, ఇ.మస్తాన్‌రెడ్డి, కె.రామారావు, ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, జి.మల్లేశ్వరి, సయ్యద్ హుస్సేన్, షేక్ మస్తాన్‌వలి, బోస్, జి.సుబ్బారావు, జి.గోవింద్, పి.రవీంద్ర, జానీబాషా, షేక్ సైదా, జిలానిమాలిక్, ఎంవి.రెడ్డి, షేక్ సలీమ్ పాల్గొన్నారు.



ఘనంగా వివిఐటి వార్షికోత్సవాలు

ప్రజాశక్తి-తెనాలి: విద్యార్థులు అన్ని రంగాల్లో నిష్ణాతులై ఉండాలని వాసిరెడ్డి వెంకటాద్రి కాలేజ్ ఆఫ్ చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ అన్నారు. కళాశాల 15వ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో హెూరెత్తించారు. అలాగే కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశం కూడా ఇదే వేదికపై నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరంలో విద్యా పరంగా టాపర్స్‌గా సిఎస్ఈ విభాగం, విద్యాయేతర అంశాలు అంటే క్రీడా, సాంస్కృతిక విభాగాల్లో ట్రిపుల్ ఈ విద్యార్థులు సత్తాచాటారన్నారు. రెండు విభాగాలకూ షీల్డులు బహూకరించారు.అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, మెడల్స్ అందించారు. కార్యక్రమంలో వాసిరెడ్డి అరుణప్రియ, ప్రిన్సిపల్ డాక్టర్ వై. మల్లిఖార్జునరెడ్డి, ఐయుసిఈ సభ్యులు దండురామరాజు, డీన్ ఆఫ్ అకడమిక్ డాక్టర్ కె.గిరిబాబు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నిర్మల హైస్కూల్లో రూబీ జూబ్లీ వేడుకలు

ప్రజాశక్తి -మంగళగిరి రూరల్

మండలంలోని ఆత్మకూరు నిర్మల ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ స్థాపించి 40ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం రూబీ జూబ్లీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొవైన్షియల్ సుపీరియర్ రెవరెండ్ సిస్టర్ కాకుమాను మరియసుందరి అధ్యక్షత వహించారు .ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సందేశాత్మక, వినోదాత్మకమైన సాంస్కృతి కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి .అనంతరం 1982 నుండి 2022 వరకు పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆర్‌సిఎం చర్చి పారిష్ ప్రీస్ట్ కిరణ్ కుమార్, నిర్మల పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ జాన్ పాల్, ప్రిన్సిపాల్ సిస్టర్ జ్ఞాన సుందరి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి- గుంటూరు

పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే అరోగ్యంగా ఉంటామని టిజెపిఎస్ కళాశాల ప్రిన్సిపల్ మేజర్, ఏబి.పిమనోహర్ తెలిపారు. శుక్రవారం స్థానిక టిజెపియస్ కళాశాల జాతీయ సేవా పథకం వారి ఆధ్వర్యంలో స్వచ్ఛ గుంటూరులో భాగంగా స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం నిర్వహించారు. జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి డాక్టర్. జె.వి. సుధీర్ కుమార్ మాట్లాడుతూ తడి, పొడి, హానికర వ్యర్థాలు ఎటువంటి రంగుల డబ్బాలలో ఉపయోగించలో చెప్పారు. కళాశాల ఎదురుగా ఉన్నటువంటి ఫాతిమా పురంలో విద్యార్థులతో ర్యాలీ చేసి, వారికి స్వచ్ఛ పర్యవేక్షణ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్. ప్రిన్సిపాల్. భానుమురళి, మేజర్. కుమార్ రాజా, శ్రీ సాయి కుమార్ ,100 మంది ఎన్ఎస్-ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

'బినామీ కాంట్రాక్టర్లతో దోపిడి'

ప్రజాశక్తి -మంగళగిరి

మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి బినామీ కాంట్రాక్టర్లతో ప్రజాధనాన్ని దోసుకుంటున్నారని రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి ఇంజమూరి ఆశా బాల విమర్శించారు. శుక్రవారం సాయంత్రం మంగళగిరి పట్టణంలోని 24, 25 వార్డుల్లో తెలుగు మహిళా-మాట మంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా బాల ఇంటింటికి వెళ్లి మహిళలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. మంగళగిరి నియోజకవర్గానికి శాసనసభ సాక్షిగా కేటాయించిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో కోట్ల రూపాయల అవినీతి జరుగుతుందని ఆమె ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి, టి జానకి దేవి, కె అనిత తదితరులు పాల్గొన్నారు

బిహెచ్ కాలేజీలో ఉత్సాహంగా ఫ్రెషర్స్‌డే

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక బ్రాడీపేటలోని బండ్లమూడి హను మాయమ్మ డిగ్రీ కాలెజిలో నూతన విద్యార్థినులకు శుక్రవారం స్వాగత వేడుకలు ఘనంగా జరిగాయి. వాసవి క్లబ్ ప్రెసిడెంట్ లాయర్ లక్ష్మీ మాజేటి, జోరాబోటిక్ అధినేత్రి విజయ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షులు డాక్టర్ బి.వి.విజయభాస్కర్ మాట్లాడుతూ క్రమశిక్షణతో విలువలతో కూడిన విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బి.కౌసల్యాదేవి, కళాశాల సెక్రెటరీ చేగుశ్రీధర్, వైస్ ప్రిన్సిపాల్ రాధామాధవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

వృద్ధుడి హత్య కేసులో ఇద్దరు అరెస్టు

- జామియా మసీదు, అంజుమాన్ కమిటీ కాంప్లెక్స్ నిర్మాణంలో తలెత్తిన వివాదాలే హత్యకు కారణం : పల్నాడు జిల్లా ఎస్పీ





ప్రజాశక్తి-నరసరావుపేట

తరచు కోర్టులకు వెళ్లి జామియా మసీదు నిర్మాణ పనులను అడ్డుకుంటున్నాడని పెద్దలు సమక్షంలో రాజీ చేసుకున్నప్పటికి షరతులు పెడుతూ పనులకు ఆటంకం కలిగిస్తున్నాడన్న నెపంతో ఇబ్రహీంని షేక్ కాలేషావలి పథకం ప్రకారం హత్య చేశాడని ఎస్పీ రవి శంకర్ రెడ్డి అన్నారు. ఈ నెల 20 న సాయంత్రం పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట కర్ణాటక బ్యాంక్ వద్ద ఇబ్రహీం అనే వృద్ధుడిని హత్య చేసిన ఘటనలో ఇప్పటికే ఒక నిందితుడు మల్లాల బాలాజీ పట్టుబడగా మరో నిందితుడు షేక్. కాలేషావలి, ఏ.వరవకట్టబాబును 1వ పట్టణ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ ఈ ఘటనకు సంబంధించి వివరాలు వెల్లడించారు. షేక్ రహమత్ అలీకి జామియా మసీదు, షాపింగ్ కాంప్లెక్స్‌లో ఉన్నటువంటి స్థలాలు, వారి యొక్క పూర్వికులు అయిన తాత ,ముత్తాతలు చెందినవని,తన తండ్రి మహమద్ అలీ 1985 వరకు మౌతావలిగా ఉండేవాడని, తనిని మౌతావలిగా ప్రకటించమని 2012లో వక్ఫ్ బోర్డ్ కమిటీకి దరఖాస్తు చేసుకోగా, వక్ఫ్ బోర్డ్ కమిటీ వారు అతను పెట్టిన అర్జీలను పరిశీలించి, తప్పుడు తేదీతో తన తండ్రి మరణ ధృవీకరణ పత్రం సమర్పించిన నేపథ్యంలో అర్జీని తిరస్కరించి, మున్సిపల్ కమిషనర్ కు తెలిపారు. అప్పటి మున్సిపల్ కమిషనర్ ఏ.వి.వి భద్రరావు సూచనలు మేరకు 1వ పట్టణ పోలీసులు రహమత్ అలీపై కేసు నమోదు చేయగా, పెద్దలతో మాట్లాడి కేసు రాజీ చేసుకున్నారన్నారు.

2019లో అంజుమన్ ఇస్లామియా కమిటీ ప్రెసిడెంట్ అయిన షేక్ గఫూర్ ,కమిటీ సభ్యులు కలిసి నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలు చేద్దామని, జామియా మసీదుకు సంబంధించిన దుకాణాలు ఖాళీ చేయించి మసీదుకు ఆనుకోని ఉన్న 6 దుకాణాలను ఆపి మిగిలిన దుకాణాలను కూల్చివేశారన్నారు. ఆరు షాపుల అద్దెలు ఇబ్రహీం, రహమత్ అలీ, వరకట్టబాబులు అద్దెలు వసూలు చేశారు.ఈ విషయంపై రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ సీఈఓ 1వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ముగ్గురిపై కేసు నమోదు చేశారు.ఈ క్రమంలో షేక్ ఇబ్రాహిం ,షేక్ ఫరీద్ ,షేక్ రహమత్ అలీలు సదరు జామియా మసీదు ప్రదేశంను సపరేటుగా రిజిస్టర్ చేయమని వక్స్ బోర్డ్ వారిపై హైకోర్టులో కేసు వేసి, మసీదులో మిగిలిన 6 షాపులు కూల్చివేయకుండా పనులు నిలిపి వేయడంలో కీలకంగా వ్యవహరించారు.

ఆ సమయంలో షేక్ కాలేషావలి వరకట్టబాబు కీలకపాత్ర వహించి, షేక్ ఇబ్రాహిం ,షేక్ ఫరీద్ ,షేక్ రహమత్ అలీలను పిలిచి వారితో మాట్లాడారు. ఇబ్రహీం వక్ఫ్ బోర్డ్ పై పెట్టిన కేసులను రాజీపడే విధంగా కోరగా సరే అని చెప్పి, జామియా మసీదు, షాపింగ్ కాంప్లెక్స్ సంబంధించి హైకోర్ట్ లో వేసిన కేసులు విత్ డ్రా చేయించి, వారికి కోర్టు ఖర్చుల క్రింద అయిన రూ 5 లక్షలను మసీదు కమిటీ సభ్యులు సుభాని, ఖాజావలి నుండి ఇప్పించారు. అనంతరం 2021 న వక్ఫ్ బోర్డ్ మిగిలిన 6 షాప్ లను, జామియా మసీదును తొలిగించి వాటి ప్రదేశంలో నూతనంగా మసీదు , షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలు చేపట్ట బోతుండగా మళ్లీ షేక్ ఇబ్రహీం,షేక్ ఫరీద్ జామియా మసీదు స్థలాల్లో నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ కు మున్సిపాలిటీ అనుమతులు లేవని, దుకాణాలు అక్రమంగా నిర్మిస్తున్నారని మరోసారి హైకోర్టులో కాంప్లెక్స్ నిర్మాణ కమిటీపై కేసు దాఖలు చేసి, స్టే తీసుకొని నిర్మాణాలను నిలిపి వేశారు. ఆ తర్వాత జామియా-మసీదు కమిటీ ప్రెసిడెంట్ గా వ్యవహరిస్తున్న షేక్ కాలేషావలి, వరవకట్టబాబు, మరి కొంత మంది కలిసి సదరు కోర్టులో దాఖలు చేసిన కేసు విషయమై మాట్లాడేందుకు ఇబ్రహీం రాకపోవడంతో కక్ష పెంచుకున్న వరవకట్ట బాబు పథకం ప్రకారం ఇబ్రహీంను హత్య చేసినట్లు వివరించారు. ఘటన సమయంలో అక్కడే ఉన్న రహమత్ అలీ ప్రయి వేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. అతని పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం.



గుప్తనిధుల కోసం తవ్వకాలు

పోలీసుల అదుపులో నలుగురు

ప్రజాశక్తి-బెల్లంకొండ

బెల్లంకొండ, మాచవరం మండలాల్లో గురువారం రాత్రి సుమారు పదిమంది వ్యక్తులు గుప్తనిధుల కోసం ఈ ప్రాంతాల్లో తవ్వకాలు ప్రారంభించారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ కోటయ్య సంఘటన ప్రాంతానికి చేరుకొని తవ్వకాలు జరుపుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో నలుగురు పోలీసుల అదుపులో ఉండగా మిగిలిన వారు పరారయ్యారు మాచవరం మండలం గోవిందాపురం బెల్లం కొండ మండలం కామేపల్లి గ్రామాల్లోని పురాతన దేవాలయాల్లో ఈ గుప్త నిధుల తవ్వకాలను ప్రారంభించారు. నలుగురు నిందితుల్లో శ్రీనివాసరెడ్డి, లాలాబీమ్ల ,నాగేశ్వర రావు, తిరుమలరావు వీరంతా వివిధ ప్రాంతాలకు చెందిన వ్యక్తులు ఈ గుప్త నిధులు తవ్వకాలను ప్రారంభించారు. ఇవి వెయ్యి సంవత్సరాల నాటి పురాత దేవాలయాలు అయినందున బంగారం దొరుకు తుందని భావించి తవ్వకాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో మాచవరం ఎస్సై కోటయ్య పాటు సిబ్బంది అశోక్ బాబు, రాజేష్ సుభాష్, వెంకటేశ్వర్లు ఉన్నారు. ఈ సంఘటన బెల్లంకొండ మండలం కామేపల్లి పరిధిలో జరిగింది కాబట్టి బెల్లంకొండ స్టేషన్ కి తరలిస్తున్నట్లు తెలిపారు.

అదుపులో నకిలీఫుడ్ ఇన్‌స్పెక్టర్లు

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని ఉన్నవలోని సరుకులు దుకాణంలో తనిఖీల పేరుతో నగదు డిమాండ్ చేసిన నకిలీ ఫుడ్ ఇన్స్పెక్టర్లను పోలీసులు అదుపులో తీసుకున్నారు. వీరిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

బ్యాగులు కత్తిరించే ముఠా అరెస్ట్

ప్రజాశక్తి-తెనాలి: మహిళలను వెంబడించి, బాగులు కత్తిరించే ముఠాను పట్టణ టూటౌన్ పోలీసుల అరెస్ట్ చేశారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం డిఎస్పీ కె.స్రవంతిరాయ్ వెల్లడించిన వివరాలిలా ఉన్నాయి. అనంతపురం జిల్లా గుత్తికి చెందిన దొంగల ముఠా రాష్ట్ర వ్యాప్తంగా దొంగతనాలకు పాల్పడుతోంది. ఈ ముఠాకు ముఖ్యంగా మహిళలే టార్గెట్. వెంబడించి, వారు ఆదమరిచిన సమయంలో బ్యాగులు కత్తిరించటం వెన్నతో పెట్టిన విద్య. వీరిలో ఇరువురు మహిళలు కూడా ఉండటం విశేషం. అనంతమ్మ, తిరుపతమ్మ, శ్రీను ఈ బృంద సభ్యులు. సిసి టివి పుటేజి ద్వారా వీరి బండారాన్ని పోలీసులు బయటపెట్టారు. ఈ ఏడాది మార్చిలో కొల్లిపర మండలం బొమ్మువానిపాలెంకు చెందిన ఆరెమండ లత తెనాలి వచ్చింది. నగలు చేయించేందుకని కొన్ని బంగారపు ముక్కలు, ఓ నల్లపూసల గొలుసుతో తెనాలి వచ్చిన ఆమెను దొంగల బృందం అనుసరించింది. అమె వద్దనున్న బ్యాగును కత్తిరించి ఉడాయించారు. అదే రోజున బాధితురాలు టూటౌన్ పోలీసులకు పిర్యాదు చేసింది. బాధితురాలి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సిసిటివి పుటేజిని పరిశీలించి, నిఘా పెట్టారు. పగడ్బందీగా వారి ముగ్గురిని అదుపులోకి తీసుకుని గుత్తి నుంచి తెనాలికి తరలించారు. నిందితుల నుంచి రూ.1.10లక్షల నగదు, రెండు నల్లపూసల గొలుసులు, బంగారపు ముక్కలు స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ.3.60లక్షలు ఉంటుందని డిఎస్పీ వెల్లడించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె హెచ్చరించారు. సిఐ ఎస్ వెంకటరావు, ఎస్ఐ వివరామయ్య, క్రైమ్ బృందాన్ని డిఎస్పీ అభినందించారు.



మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	:	25,991
మిర్చి ఎగుమతి	:	27,634
మిర్చి నిల్వ	:	9,546

మిర్చి ధరలు

రూపాయలలో

334	10,000 - 26,000
నెం.5	15,500- 15,500
273	18,000 - 23,000
341	10,000 - 25,500
4884	10,000 - 22,000
నాన్ ఏసి	
తేజ	10,000 - 24,000
బడిగి	12,000 - 27,500
దేవనూరు డీలక్స్	10,000- 23,500
తాలుకాయలు	4,000 - 13,500
ఏసి	
334	10,000 - 25,500
273	18,000 - 18,000
341	21,000 - 21,000
తేజ	9,000 - 25,500
బడిగి	25,000 - 25,000
తాలుకాయలు	5,600 - 11,000

మద్యం మత్తులో ఘర్షణ - కత్తితో దాడి

ప్రజాశక్తి-తెనాలి: మద్యం మత్తులో ఇరువురు వ్యక్తుల మధ్య ఘర్షణ జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం గంగానమ్మపేట కు చెందిన ఓ మహిళతో గత 10ఏళ్లగా పట్టణానికి చెందిన డి.దుర్గారావు సహజీవనం చేస్తున్నాడు. శుక్రవారం దుర్గరావు సహజీవనం చేస్తున్న మహిళ కుమారుడు పి.అంజనేయులు నాయక్ తో కలిసి మద్యం సేవిస్తుండగా, ఇరువురి మధ్య వాదోపవాదాలు జరిగాయి. పరస్పరం దాడికి పాల్పడ్డారు. ఆగ్రహించిన దుర్గారావు ఆంజనేయులు నాయక్ పై కత్తితో దాడి చేశాడు. స్పందించిన స్థానికులు క్షతగాత్రుడిని మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

జూదరులు అరెస్ట్

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్: మంగళగిరి మండలం నూతక్కి పొలిమేరలో కోడిపందాలు వేస్తున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 3,200 రూపాయలను,రెండు కోళ్లను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశారు.

ప్రకటన
మహారాజశ్రీ మంగళగిరి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు
ఐ.ఎ.నెం.771/2022 మరియు ఐ.ఎ.నెం.772/2022 మరియు ఐ.ఎ.నెం.773/2022
ఇన్
ఓ.యస్.నెం.323/2016

బిట్వీన్:
బద్దెల చిన్నామ్మాయి మరియు 2 అదర్స్
...పిటీషనర్/వాది
మరియు
కామినేని వెంకాయమ్మ మరియు అదర్స్
...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

టు,
12వ రెస్పాండెంట్: కామినేని కుమారి
భర్త, కోటేశ్వరరావు, వయస్సు 45 సం॥లు,
నివాసము. మందడం గ్రామము,
తూళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన కామినేని కోటేశ్వరరావు 7వ ప్రతివాది అయి వున్నారు. సదరు ప్రతివాది మరణించినందున వారి వారసుల పై నోటీసులకు వున్నది. సదరు నోటీసులను మీకు ఎన్ని పర్యాయములు పంపినను అదే అడ్రాసు నందు వుంటు వుద్దేశ్య పూర్వకముగా నోటీసులు తీసుకొనందున శ్రీ కోర్టువారు ది.30-12-2022 న వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం॥ 103-30ని॥లకు మీరు స్వయముగా గాని లేదా న్యాయవాది గారి ద్వారా గాని పై తెలిపిన కోర్టు నందు హాజరు కావలెను. లేనియెడల నీ పై పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)
వాయిదా తేది:30-12-2022

ఇట్లు
బి.యస్.ఆర్.కె.ప్రసాద్,
బి.నాయుడమ్మ,
పిటీషనర్/వాదులు తరుపు న్యాయవాదులు,
మంగళగిరి, సెల్.నెం.9394322229.

IN THE COURT OF III ADDL AND SESSIONS JUDGE CUM II ADDL MSJ CUM PRINCIPAL FAMILY COURT, MEDCHAL, MALKAJGIRI DISTRICT, AT :: KUKATPALLY
FC.OP No. 397 OF 2022

Between
Santosh Kumar putti
....Petitioner
And
P.Divya@rani
...Respondent

To
P Divya @ Rani, W/o P.Santosh Kumar
Aged 34 years, Occ. Housewife
R/o H.No.14-58-52/1, Marisu Peta
Santi Nagar, Tenali, A.P. 522001
Cell-9581647435
Madam,

Please take notice that Santosh Kumar Putti, S/o Krishna Putti has filed a divorce case against you in the above mentioned court and the matter is posted on 03/01/2023 for your appearance before the above referred Court. Hence you are required to be present on 03/01/2023 at 10.30 Am in the above referred matter, failing which the matter shall be decided exparte.

By order of Court
PRAVEEN DUBEY
Advocate
Off: S.No.6, Siri Towers, Behind Indian Oil Petrol Pump, IDPL Colony X Roads, Balanagar, Hyderabad - 37.T.S.

అప్పీలు నోటీసు
మహారాజశ్రీ సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
ఏ.యస్.నెం.31/2017

బిట్వీన్:-
మందా వజ్రమ్మ ....అప్పిలేంట్(వాది)
అండ్
1.మేకల వంశీ
2.ముక్తిపూడి సంతోషం వరఫ్ సంతోషమ్మ
3.మేకల అపర్ణ
4.ముక్తిపూడి సత్యకిరణ్
5.పుల్లపంతుల లలితకుమారి
...రెస్పాండెంట్లు/(ప్రతివాదులు)

టు
రెస్పాండెంట్లు
1.మేకల వంశీ తండ్రి లేటు వెంకటస్వామి, క్రిస్టియన్, వయస్సు 32 సం॥లు ఎక్స్-హూంగార్డు
3.మేకల అపర్ణ తండ్రి లేటు వెంకటస్వామి, క్రిస్టియన్, వయస్సు 34 సం॥లు
5.పుల్లపంతుల లలితకుమారి భర్త రామకృష్ణారావు, హిందువు, వయస్సు 68 సం॥లు, రిటైర్డ్ టీచరు.
1,3,5 వారలు నివాసము నందిగం డొంకరోడ్డు, ఫీరోజి మందిరం వద్ద, 7వ వార్డు, సత్తెనపల్లి టౌన్, పల్నాడు జిల్లా.

పై వారికి ఇందుమూలముగా తెలియజేయునదేమనగా మీ వగైరాలపై సత్తెనపల్లి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో ఓ.యస్. 180/2011 దావాలో ది.30-11-2016న ఇచ్చిన తీర్పుపై అప్పీలెంట్ పై కోర్టులో పై నంబరున అప్పీలు చేయగా అప్పీలు నోటీసు నిమిత్తం ది.19-01-2023 తేదీకి వాయిదా అయి వున్నది. కనుక వాయిదా రోజు ఉదయం 10-30 గం॥లకు మీరు స్వయముగా లేక ప్లీడరు గారి ద్వారా పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమందు అప్పీలు తీర్మానము జరుగునని తెలుసుకొన గలరు.

వాయిదా తేదీ:19-01-2023
శ్రీ కోర్టు వారి అనుమతితో
పేపరు ప్రకటన చేయునిమిత్తం ది.30-12-2022

సం॥ డి.బాపయ్య చౌదరి,
అప్పీలెంట్(వాది) తరపు అడ్వకేటు.



మాట్లాడుతున్న పల్నాడు రెడ్ క్రాస్ చైర్మన్ కె. జగన్మోహన్ రెడ్డి

దాతల సహకారం అవసరం

రెడ్‌క్రాస్ పల్నాడు జిల్లా కమిటి

ప్రజాశక్తి-నరసరావుపేట

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ శాఖ, జాతీయ కార్యాలయం ఢిల్లీ వారి సహకారంతో పల్నాడు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కి కాంపోనెంట్స్ తో ఉన్న బ్లడ్ సెంటర్ ఇప్పటికే మంజూరైందని పల్నాడు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ కొండవీడు ఈ.ఎన్.టి హాస్పిటల్ అధినేత కంజుల జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలలో కాంపోనెంట్స్‌తో కూడిన బ్లడ్ సెంటర్ నిర్మాణం చేపట్టనున్న నేపథ్యంలో నిర్మా ణానికి రూ.3 కోట్ల వరకు నిధులు అవసరమైన నేపథ్యంలో దాతలు ముందుకు రావాలని కోరారు. రూ 4.5 కోట్ల విలువైన అత్యాధునిక సాంకేతికపరమైన పరికరాలు మిషనరీని రెడ్ క్రాస్ జాతీయ కార్యాలయం అందించేందుకు సిద్ధం గా ఉందన్నారు.ఈ బ్లడ్ సెంటర్ ఏర్పాటు చేయడం వలన పల్నాడు జిల్లాలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ఉచితంగా రక్తం సరఫరా చేయబడు తుందన్నారు.డెంగీ వ్యాధి సోకినప్పుడు అవసరమైన (ఎస్. డి .పి,) సింగిల్ డోనర్ ప్లేట్లెట్స్ తక్కువ ఖర్చుతో సుదూర ప్రాం తాలకు ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా నరసరావుపేట లోని పల్నాడు జిల్లా వాసులుకు అందుబాటులోకి రాబోతుం దన్నారు.అదేవిధంగా, అనీమియా, హిమోఫలియా వంటి వ్యాధిగ్రస్తులకు అవసరమైన ప్లాస్మా ను కూడా బ్లడ్ సెంటర్ లో అందుబాటులోకి రానుందన్నారు. వైద్యరంగంలో అత్యవసరమైన సదుపాయాలను సమకూర్చుకోవడానికి రెడ్ క్రాస్ సొసైటీ తన వంతు కృషి చేయడానికి, నిధులను సమ కూర్చడానికి దాతల సహకారం కోరుతుందన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి,ఎంపిలు శ్రీకృష్ణదేవరాయలు, అయోధ్యరామిరెడ్డి, రెడ్ క్రాస్ కు ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చారన్నారు. రూ 1 లక్ష నుండి ఆపైన ఇచ్చిన వారి పేరు బ్లడ్ సెంటర్ డోనర్ వాల్ నందు శాశ్వతంగా ఉం డేలా పొందుపరుస్తామన్నారు.దాతలకు ఆదాయ పన్ను మిన హాయింపు 80జి ద్వారా ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 9440758731,9848118270,985839507, 91000 78576 సంప్రదించాలని కోరారు. సొసైటీ వైస్ చైర్మన్ పివిఎం శరత్ బాబు, బత్తుల మురళి,కె యం ఎన్ వి శ్రీనివాస గుప్తా,వీరారెడ్డి, డాక్టర్ సజనా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



అచ్చంపేట వ్యాయామ ఉపాధ్యాయినికి గౌరవ డాక్టరేట్

ప్రజాశక్తి - అచ్చంపేట

అచ్చంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా ఉపా ధ్యాయులగా పని చేస్తున్న ఆలపాటి సుజాతకు గౌరవ డాక్టరేట్ లభించింది. అచ్చంపేట జడ్పీహెచ్ పాఠశాలలో కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆమె, విద్యార్థులకు రాష్ట్ర, జాతీయ స్థాయిల క్రీడల్లో ఎన్నో అవార్డులు రావడానికి కృషి చేశారు.ఈ నేపథ్యంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ సౌత్ వెస్ట్రన్ అమెరికా యూనివర్సిటీ దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం ఆమెను గౌరవ డాక్టరేట్ తో బుధవారం ఘనంగా సత్క రించింది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. ఆమెకు అభినందనలు తెలిపారు.

సెప్టిక్ ట్యాంక్ ఘటనలో మృతుల కుటుంబాల్ని ఆదుకోండి

- రూ.5 లక్షల సాయం చేయాలి
- మృతి చెందిన మరో ఇద్దరు కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇప్పించాలి
- అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మంత్రి అంబటి రాంబాబు, చైర్మన్ భర్త సాంబశివరావుపై విచారణ జరిపించాలి
- సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పట్టణంలో గత ఆగస్టు 21న హోటల్ సెప్టిక్ ట్యాంకులో పడి మృతి చెందిన తురక అనిల్ కుమార్ కుటుంబానికి వెంటనే రూ.5 లక్షల ఆర్థిక సహాయం ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదు కోవాలని సిపిఎం సత్తెనపల్లి పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు కార్యదర్శి డి.విమల శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశారు. ఈ ఘటనలో అతనితోపాటు మృతి చెందిన కార్మికుడు పల్లపు బ్రహ్మం, హోల్ యజమాని కంద కట్ల కొండలరావులకు కూడా ఎక్స్‌గ్రేషియా ఇప్పించాలని కోరారు. ఈ విషయంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మంత్రి అంబటి రాంబాబు, మున్సిపల్ చైర్మన్ భర్త చలంచర్ల సాంబశివరావులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. సంఘటన జరిగి నాలుగు నెలలు దాటినప్పటికీ మృతుని కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఐదు లక్షల రూపాయలు మంజూరు అయినప్పటికీ ఆ కుటుంబానికి ఇప్పటికీ అందించకపోవడం దుర్మార్గమన్నారు. సంఘటన జరిగిన సందర్భంలో మృతుని కుటుంబానికి హోటల్ యాజ మాన్యం నుండి అందించిన సహాయం రెండున్నర లక్షల రూపా యలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఐదు లక్షల రూపాయల నుండి మినహాయించుకోమని అనడం సబబు కాదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బాధిత కుటుంబానికి మంజూరైన ఐదు లక్షల రూపాయల చెక్కును వెం టనే అందజేయాలని కోరారు.



విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణి

ప్రజాశక్తి - మాచవరం

మండల కేంద్రమైన మాచవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యారినీవిద్యార్థులకు ట్యాబులు పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారిని బి. రాజకుమారి పాల్గొ న్నారు. ఆమె మాట్లాడుతూ పిల్లలందరూ వారి పాఠాలు శ్రద్ధగా విని దానిని పున్ణశ్చరణ అం శాలను గ్రహించాలన్నారు జడ్పిటిసి శివా యాదవ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆనన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై.రాజగోపాల్ ఎమ్మా ర్వో ప్రసాద్, ఎంపీపీ అంబులమ్మ లచ్చిరెడ్డి చింతపల్లి నన్నే సైదా, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వంకాయల రమేష్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ మొహమ్మద్, జానీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాతిరెడ్డి పాల్గొన్నారు

పర్యాటక కేంద్రంలో పడకేసిన పారిశుధ్యం

నాగార్జునసాగర్, విజయపురిసౌత్‌లో నెలలతరబడి నిలిచిన పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-విజయపురిసౌత్

ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్, విజ యపురిసౌత్‌లో కొన్నాళ్లుగా పారిశుధ్య పనులు నిలిచి పోయాయి. ప్రధాన రహదారులతో పాటు గ్రామం లోని ఆయా కూడళ్ల చెత్తా, చెదారంతో దుర్వాసన వెద జల్లుతూ పర్యా టకులు, స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్రం విడ పోయినప్పటి నుంచి ఇక్కడ పారిశుధ్య సిబ్బందిని నియమించక పోవడంతో రోడ్లు చెత్తా చెదరంతో నిండిపోయాయి. ఫాగింగ్ చేసిన దాఖలాలు లేవు. సమస్య తీవ్ర తరంగా మారింది. మత్స్య కారుల కాలనీ,అంబేద్కర్ సెంటర్, ఫిల్టర్ హౌస్, సీ టైప్, డౌన్ మార్కెట్, దేశవరపు క్యాంప్ తండా ప్రాంతాలలో ప్రజలు దోమల ధాటికి అల్లాడిపోతున్నారు. ప్రభుత్వ వైద్యశాల, అంబేద్కర్ సెంటర్, రిక్రియేషన్ క్లబ్ ప్రాంతాలలో వరాహాలు స్వైరవిహారం చేస్తున్నాయి. రోడ్లపై నడవాలంటే పాదచారులు ముక్కుమూసు కోవాల్సిందే. విజయపురిసౌత్‌లో సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలు, ఎపిఆర్‌డిసి, ఎపిఆర్‌జెసి, ఎస్టి హాస్టల్‌తో పాటు ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో వంద లాది మంది విద్యార్థులు విద్యను అభ్య సిస్తున్నారు. గ్రామంలో పారిశుధ్య పనులు నిలిచిపోవడంతో దోమలు విపరీతంగా పెరిగిపోయాయి. విద్యార్థులు, గ్రామస్తులు తరచూ రోగాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధి.కారులు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



ప్రాజెక్టు ఆసుపత్రి పరిసరప్రాంతంలో..

ముద్ర రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-రెంటచింతల

స్థానిక ఎస్‌బిఐ బ్యాంకు పరిధిలోని పేదలకు ముద్ర రుణాలకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని మేనేజర్ సురేష్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరు లతో మాట్లాడుతూ దుకాణం నిర్వ హిస్తూ గతంలో తీసుకున్న రుణాన్ని పూర్తిగా చెల్లించిన వారికి మరో అవకాశం ఉందన్నారు. ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయలు చొప్పున 12 శాతం వడ్డీతో మంజూరు చేస్తా మన్నారు. ఇప్పటివరకు 15 మందికి 30 లక్షలు వరకు రుణాలు ఇచ్చి నట్లు వివరించారు. ఆదాయ ధ్రువీకరఆదాయ ధ్రువీకరణ పత్రం అవసరం లేదని, బ్యాంకులో ఎకౌంటు తప్పనిసరిగా ఉండాలని అన్నారు.

భూ రీసర్వేను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-ముప్పాళ్ల

భూ రీసర్వే పనులను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ అన్నారు. మండలంలోని లంకెలకూరపాడులో జరుగుతున్న భూ రీసర్వే ప్రక్రియను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా లంకెలకూరపాడు గ్రామ సచివాలయాన్ని సందర్శించి రికార్డు లను పరిశీలించారు. ఉద్యోగుల సచివాలయ సేవలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం తహ శీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి మండలాధికారులతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. అదేవిధంగా రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణను ఏవో అరుణను అడిగితెలుసుకుని రైతులు దళా రులను ఆశ్రయించకుండా ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు రైతు భరోసా కేంద్రాలో అమ్ముకునేలా వారికి అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో రాజకుమారి, మండల స్పెషల్ ఆఫీసర్ సుధాకర్, ఎంపిడివో పుట్టారెడ్డి,తహశీల్దార్ భవానీ శంకర్, ఏవో అరుణ తదితరులు పాల్గొన్నారు.



లంకెలకూరపాడులో జరుగుతున్న భూ రీసర్వే ప్రక్రియను పరిశీలిస్తున్న జెసి శ్యాంప్రసాద్

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎ.ముప్పాళ్ల విద్యార్థిని

ప్రజాశక్తి-ఈపూరు



వెంకట అరుణశ్రీ

మండలంలోని ఎ. ముప్పాళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని నాగినీడు వెంకట అరుణశ్రీ రాష్ట్ర జట్టులో స్థానం పొందినట్లు పాఠ శాల ఫిజికల్ డైరెక్టర్ వై వి చిరంజీవి శుక్రవారం తెలిపారు. ఈ నెల 22వ తేదీన స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో మాదల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన అండర్–17 బాలికల కబడ్డీ పోటీలలో ఆమె ప్రతిభ కన బరిచినట్లు చెప్పారు. చిత్తూరు జిల్లాలో జరిగే స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆంధ్ర ప్రదేశ్ కబడ్డీ పోటీలలో అరుణశ్రీ పాల్గొం టుం దని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి నిని పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు ఎల్.వెంకటేశ్వర్లు, పిఎంసి కమిటీ చైర్మన్ పి.ఖాసిం పీరా, ఉపాధ్యాయులు అభినందించారు.

తల్లిదండ్రుల ప్రోత్సాహం.. ఆరిఫా విజయం



ప్రజాశక్తి - వినుకొండ : ఫిట్ ఇండియా 3వ ఫౌండేషన్ కప్ నేషనల్ గేమ్స్ రూరల్ స్పోర్ట్స్ –2022 గోవాలో ఈ నెల 19 వ తేదీ నుండి 21 వరకు జరిగిన షాట్ పుట్ లో వినుకొండలోని పెదనాల్ల బజా రుకు చెందిన షేక్ మెడపి ఆరిఫా మొదటి స్థానంలో గెలు పొందినట్లు స్కూల్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆరిఫా మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన తాను తిమ్మాయపాలెం రోడ్ లోని హాట్సాట్ స్కూల్ లో పదవ తరగతి చదివి ఉత్తీర్ణత సాధించి నట్లు చెప్పింది. అయిఎ, పైచదువులు చదివేందుకు ఆర్థిక పరిస్థితులు అనుకూలించక పోవ డంతో కళాశా లకు వెళ్లలేకపోయినట్లు తెలి పింది. క్రీడ లపై తన ఆసక్తిని తన తల్లిదం డ్రులు గమనించి గోవాలో జరిగిన ఆటల పోటీల్లో పాల్గొనే విధంగా ప్రోత్స హించారని తెలి పింది. షాట్‌పుట్ లో ప్రథమ స్థానం సాధించడం ఆనందంగా ఉందని, భవి ష్యత్తులో మరిన్న పత కాలు సాధిస్తానని ధీమా వ్యక్తం చేసింది. ఆరిఫాను తల్లిదండ్రులు, స్నేహితులు అభినందించారు.

నిబంధనల సాకు.. పింఛన్లకు బ్రేకు

అన్యాయం చేయొద్దని ఒంటరి మహిళలు, వృద్ధుల వేడుకోలు

ప్రజాశక్తి - తాడేపల్లి

ప్రభుత్వం వివిధ రకాల నిబంధనల పేరుతో సామాజిక పింఛన్లలో కోత పెడుతోంది. దీంతో, ఒంటరి మహిళలు, వృద్ధులు విలవిల ఆడుతున్నారు. తాడేపల్లి పట్టణంలో వివిధ సామాజిక పింఛన్లు ఇంటికి విద్యుత్ మీటర్లు అధికంగా ఉన్నాయని.. విద్యుత్ అధికంగా వినియోగిస్తున్నారని రకరకాల పేర్లతో పింఛన్లు తగ్గిస్తున్నారు. దీంతో, బాధితులు లబోదిబోమంటున్నారు.

తాడేపల్లి పట్టణంలోని నులకపేట, ఎమ్మెల రామయ్య కాలనీలో వృద్ధురాలు ఉప్పు కోటేశ్వరమ్మ ఇంటికి మూడు విద్యుత్ మీటర్లు ఉన్నాయని, మీ సామాజిక పింఛన్ ఎందుకు తొలగించకూడదో పదిహేను రోజుల్లో సమాధానం చెప్పాలని ఇటీవల సచివాలయ సిబ్బంది నోటీసులు జారీ చేశారు. తనకు ఒకే ఒక మీటరు ఉందని, ఇల్లు కూడా రేకుల షెడ్డని, మూడు విద్యుత్ మీటర్లు ఎక్కడ ఉన్నాయో చెప్పాలని అధికారులను కోరుతూ స్థానిక సిఐటియు నాయకులను తనకు న్యాయం చేయాలని ఆశ్రయించారు. అలాగే అదే ప్రాంతంలో నివాసముంటున్న ఒంటరి మహిళ వల్లెపు మల్లీశ్వరికి కూడా మూడు మీటర్లు సాకుగా చూపిస్తున్నారు. అయితే ఇరివురి బాధితులకు కూడా ఒకే విద్యుత్ మీటరు ఉండటం చర్చాంశనీయమైంది.

ప్రకాష్‌నగర్ సెంటర్‌కు చెందిన ఓ పింఛనుదారుని వద్దకు శుక్రవారం రాత్రి సచివాలయ సిబ్బంది వచ్చి మీరు నివాసముంటున్న ఇంటికి 7 విద్యుత్ మీటర్లు ఉన్నాయి.. మీరు నోటీస్ తీసుకోవాలి.. అని ఇవ్వబోయారు. అయితే తన ఇంటికి 7 మీటర్లు ఎక్కడ ఉన్నాయో చూపించాలని, అంతవరకూ నోటీస్ తీసుకోనని పింఛనుదారుడు చెప్పడంతో వారు వెనుదిరిగారు.

చనిపోయిందని అమ్మఒడీ.. నిలుపుదల

పట్టణంలోని సలాం హోటల్ సెంటర్‌లో రెండేళ్ల క్రితం తురకా మల్లీశ్వరి అనే మహిళ చనిపోయింది. అప్పటి దాకా అమ్మఒడి డబ్బులు ఆమె అకౌంట్‌లో జమయ్యేవి. చనిపోయిన నాటి నుంచి ఆ డబ్బులు నిలుపుదల చేశారు. ఆమె బిడ్డల చదువుకు ఎంతో కొంత ఉపయోగపడతాయనుకున్న ఆ డబ్బులు జమకాకపోవడంతో కుటుంబసభ్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదిగో అదిగో అని అధికారులు కాలయాపన చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు.


మల్లీశ్వరీ


కోటేశ్వరమ్మ

ఆగస్టు నుంచి రావడం లేదు

గుండు ఉషారాణి

గత ఆగస్టు నుంచి సామాజిక పింఛన్ నిలుపుదల చేశారని మున్నా చర్చి వద్ద నివాసముంటున్న గుండు ఉషారాణి వాపోయారు. రేషన్‌కార్డులో పెళ్లయి అత్తారింటికి వెళ్లిన తన కూతురి పేరు ఉండటమే పింఛన్ నిలుపుదలకు కారణమని అధికారులు చెప్పినట్లు కన్నీటి పర్యంమైంది.

పింఛన్లు తగ్గించడం సరికాదు

వేముల దుర్గారావు, సిఐటియు పట్టణ కార్యదర్శి.

వివిధ రకాల పేర్లతో ప్రభుత్వం అందజేస్తున్న సామాజిక పింఛన్లు తగ్గించడం సరికాదని సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు ఒక ప్రకటనలో అసంతృప్తి వ్యక్తం చేశారు. బాధితుల ఇళ్లకు విద్యుత్ మీటర్లు అదనంగా లేకపోయినా ఉన్నట్టు నోటీసులు ఇవ్వడం, 15 రోజుల్లో నిరూపించుకోమని గడువు ఇవ్వడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కెఎల్‌రావు కాలనీ, సీతానగరం తదితర ప్రాంతాల్లో 900 గజాల కంటే ఇంటి స్థలం అధికంగా ఉందని, అధికారులు పింఛన్లు నిలుపుదల చేస్తామని అధికారులు చెప్పడం పట్ల కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని చోట్ల తాము అధికారులను వెంటబెట్టుకుని స్థలాలకు కొలతలు వేయించి, నిబంధనలకు లోబడే స్థలం ఉందని పింఛన్లు ఇచ్చే విధంగా కృషి చేయడం జరిగిందని చెప్పారు. అధికారులు, బాధితులకు న్యాయం జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కరాటే పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్


బహుమతులు చూపుతున్న విద్యార్థులు

కరాటే పోటీల్లో విజేతలుగా నిలిచి ప్రథమ,ద్వితీయ సాధించిన సంధర్భంగా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు పాఠశాల యాజమన్యం శుక్రవారం బహుమతులను, ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం పాస్టర్ ప్రేమ సాగర ఆధ్వర్యంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం తదుపరి పాఠశాల పాలకవర్గ అధ్యక్షులు దాసరి శేషగిరిరావు పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయ,ఉపాధ్యాయ వెతర సిబ్బంది 40 మందికి ప్రోత్సాహం కింద ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున నగదు అందజేశారు. ఈ వేడుకలలో పాఠశాల కరస్పాండెంట్ సెక్రెటరీ ఎం నగరాజకుమారి, పారిశ్రామికవేత్తలు ఎం రాఘవయ్య, ఏ కృష్ణ, డిఎల్ ప్రసాదు, దాత ఎం రత్నం (కొమ్మూరు) పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్ జోష్, కుసుమాంబ, మహాలక్ష్మమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు సాధించవచ్చునని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త నరేష్ అన్నారు. మండల పరిధిలోని గొట్టిపాడులో ఎఫర్ట్ ఎన్జీవో ఆర్గనైజేషన్ వారి సహకారంతో పీఐ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు గులాబి రంగు పురుగు నివారణపై తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు గులాబీ రంగు పురుగు నివారణకు పీఐ కంపెనీ వారు పీబీనాట్ అనే నూతన విధానాన్ని రూపొందించారని, దీని వలన గులాబీ పురుగు నివారణతో పాటు మిత్ర పురుగు, పర్యావరణానికి సురక్షితమని తెలిపారు. సంపర్క విచ్ఛిన్న ప్రక్రియ ద్వారా గులాబీ రంగు పురుగును నివారించవచ్చుని తెలిపారు. రైతులు సంఘాలుగా ఏర్పడి సుమారు 60 ఎకరాల్లో పీబీ నాట్ నూతన విధానం ఏర్పాటు చేసుకోవచ్చునని తెలిపారు. పీబీనాట్ను ఏర్పాటు చేసిన ప్రదర్శన క్షేత్రాన్ని పరిశీలించి దీనిపై రైతులకు వివరించారు. పీఐ కంపెనీ ఆర్ ఎం శివ రామకృష్ణరెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ టీ రవీంద్ర బాబు, టెర్రటరీ మేనేజర్ రామ కోటే శ్వరరావు, ఎస్ఏబీసీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శాస్త్రవేత్త నరేష్

దేశ సుస్థిరాభివృద్ధికి యువ మేధాశక్తి అవసరం

- కెఎల్ విశ్వవిద్యాలయం 12వ స్నాతకోత్సవంలో భారత శాస్త్ర, సాంకేతిక విభాగం కార్యదర్శి డాక్టర్ ఎస్.చంద్రశేఖర్
- 3694 మందికి డిగ్రీలు ప్రదానం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

దేశ సుస్థిర అభివృద్ధికి యువ మేధాశక్తి అవసరమని, ప్రపంచాన్ని భయకంపితులను చేసిన కరోనా వైరస్ నియంత్రణలో భారత శాస్త్ర సాంకేతిక విభాగం అత్యుత్తమంగా పని చేసిందని, భారతదేశ శాస్త్ర సాంకేతిక విభాగం కార్యదర్శి డాక్టర్ ఎస్.చంద్రశేఖర్ స్పష్టం చేశారు. వడ్డేశ్వరంలోని కెఎల్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం జరిగిన 12వ స్నాతకోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. దేశానికి యువశక్తి చాలా అవసరమని, యువత ఆలోచనలు, భవిష్యత్ అవసరాలకు ఉపయోగపడే పరిశోదనలు అత్యవసరమని, విద్యార్థులు ఆ దిశగా ఉన్నతంగా, సృజనత్మకంగా విద్యను అభ్యశించాలని పిలుపునిచ్చారు.


డాక్టరేట్‌ను అందుకుంటున్న సంగీత దర్శకుడు కోటి

కె ఎల్ విశ్వవిద్యాలయం అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ స్టార్టప్ లు, నూతన ఆవిష్కరణలు చేపట్టినందుకు గాను జాతీయ స్థాయిలో కెఎల్ విశ్వవిద్యాలయానికి కు ప్రథమ స్థానం దక్కిందని అన్నారు. ఈ రోజు విశ్వవిద్యాలయం తరుపున కొందరను అద్యాపకులు డిల్లీ వెళ్లీ అవార్డును కూడా స్వీకరించినట్లు తెలిపారు. ఉప కులపతి డాక్టర్ జి. పార్థ సారథివర్మ మాట్లాడుతూ యూనివర్శిటీ అందిస్తున్న కోర్సులు, ప్రత్యేకతలు, సాధిస్తున్న విజయాలు, విద్యా విధానం, పరిశోధనలు, ఆవిష్కరణల గురించి వివరించారు. గౌరవ అతిథి, ఆధ్యాత్మిక వేత్త , ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ శ్రీ రవి శంకర్ మాట్లాడుతూ విద్యలో భాగస్వామ్యం కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ సంపూర్ణమైన, ఆరోగ్యకరమైన విద్యావ్యవస్థ గురించి ఆలోచన చేయాలన్నారు. అది మనందరికీ సహజంగా లభించిన సద్గుణాలు మరియు విలువలను నిలుపుకుంటుందని తెలిపారు. మరో గౌరవ అతిథి హైదరాబాదుకు చెందిన కామేష్ ముళ్లపూడి మాట్లాడుతూ తనకు గౌరవ డాక్టరేట్ రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. విజయాన్ని చేరుకోవాలంటే దగ్గర దారులండవన్నారు. నిరంతర శ్రమ, పట్టుదలతో కృషి చేయాలన్నారు. భారతీయ చలన చిత్ర పరిశ్రమ సంగీత దర్శకులు సాలూరి కోటేశ్వరరావు (కోటి) మాట్లాడుతూ తనకు మరో జన్మంటూ ఉంటే మళ్లీ తెలుగువాడిగా పుట్టాలని ఉందన్నారు. దాదాపు ఐదువందల చిత్రాలకు సంగీతాన్ని అందించిన తనకు గౌరవ డాక్టరేట్ రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

2021-22 విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణులైన 3 వేల 694 మందికి, 287మందికి పిజి, 129 మందికి పిహెచ్.డి విద్యార్థులకు డిగ్రీలను ప్రదానం చేశారు. అలాగే అత్యుత్తమ ప్రతిభ కనబరచిన 28 మందికి బంగారు, 26 మందికి రజత పతకాలను, నగదు బహుమతులను అందచేశారు. ఈ సందర్భంగా కామేష్ ముళ్లపూడికు గౌరవ డిగ్రీను డాక్టర్ ఆఫ్ సైన్స్ (హానరిస్ కాసా) అందజేశారు. గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ మరియు ప్రముఖ సంగీత దర్శకుడు సాలూర్ కోటేశ్వరరావు (కోటి) లకు గౌరవ డిగ్రీలను హానరరీ డిగ్రీ ఆఫ్ డాక్టర్ ఆఫ్ లెటర్స్ (డి.లిట్) (హానరిస్ కాసా) అందించారు. కార్యక్రమంలో కెఎల్ఇఎఫ్ అధ్యక్షులు శ్రీ కోనేరు సత్యన్నారాయణ, ఉపాధ్యక్షులు కోనేరు రాజా హరీన్, ప్రో చాన్సలర్ డాక్టర్ కె.ఎస్.జగన్నాథరావు, వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రొ.వైస్ చాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్, విశ్వవిద్యాలయ డీన్ లు, అసోసియేట్ డీన్‌లు, అధ్యాపకులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న ఆలపాటి , ఇన్‌సెట్ గంగాధరరావు ఫైల్

మున్సిపల్ మాజీ చైర్మన్ గంగాధరరావు మృతి

ప్రజాశక్తి-తెనాలి

పురపాలక సంఘం మాజీ చైర్మన్ యడ్ల గంగాధరరావు(75) శుక్రవారం ఉదయం మృతి చెందారు. గత కొంత కాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన తన స్వగృహంలో కన్నుమూశారు. టిడిపికి విధేయుడుగా, వీరాభిమానిగా ఉన్న ఆయన మున్సిపల్ చైర్మన్‌గా పనిచేశారు. 1999లో టిడిపి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన డాక్టర్ గోగినేని ఉమ హయాంలో ఆయన చైర్మన్‌గా పనిచేశారు. చివరి వరకూ ఆయన టిడిపిలోనే ఉన్నారు. పార్టీ, పట్టణాభివృద్ధికి ఆయన విశేషంగా కృషి చేశారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోగినేని ఉమ ఆయన మృతదేహాన్ని సందర్శించి. నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. జనసేన పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ గంగాధరరావు మృతిపై సంతాపం ప్రకటించారు. పలువురు పట్టణ ప్రముఖులు ఆయనకు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎల్.మణికాంత్

కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులైజ్ చేయాలి

ప్రజాశక్తి -మంగళగిరి

వైద్య రంగంలో పనిచేస్తున్న ఎంపీహెచ్ఏ, ఏఎన్ఎం, ఎల్ టి ఫార్మసిస్ట్, స్టాఫ్ నర్స్ తదితర క్యాడర్లలో కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెగ్యులైజేషన్ చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సర్వీస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్ మణికాంత్ కోరారు. శుక్రవారం మంగళగిరి ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా పనిచేస్తున్నప్పటికీ పాలక పార్టీలు ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చి మాట తప్పుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ విధానం వలన సమయంతో నిమిత్తం లేకుండా విధులు నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి సిబ్బందికి పలు సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ఈ విధానంలో విసులుబాటు కల్పించాలని కోరారు. 100 శాతం గ్రాస్ శాలరీ ద్వారా నియమితులై 2005, 2010 పిఆర్‌సిలు పొంది ఉన్నప్పటికీ ఉపయోగపడటం లేదని అన్నారు. గత ప్రభుత్వం జీవో నెంబర్ 27 ద్వారా కన్సల్టెంట్ మార్చడం వలన తీవ్ర అన్యాయానికి గురయ్యామని తెలిపారు. జీవో నెంబర్ 27 సవరణ ఫైలు, ప్రస్తుతం మెడికల్ అండ్ హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీ, హెల్త్ మినిస్టర్, ఆర్థిక మంత్రి అనుమతులు పొంది ప్రస్తుతం ముఖ్యమంత్రి అనుమతి కోసం వేచి చూస్తున్నామని తెలిపారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. గత ఎన్నికల సందర్భంగా వైసీపీ మేనిఫెస్టోలో ప్రకటించినప్పటికీ రెగ్యులైజేషన్ చేయలేదని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర సెక్రెటరీ ఎల్ కరుణాకర్ రెడ్డి, రాష్ట్ర కో-ఆర్డినేటర్ డి మురళీధర్, కోశాధికారి ఎస్ రమేష్, ఎం సుధాకర్, టి మంజుల పాల్గొన్నారు.

మొక్కజొన్నలో ధాతు లోపాలు

ప్రజాశక్తి-నాదెండ్ల

మండలంలోని సాతులూరులో శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వనరుల కేంద్రం ఎడిఎ శివ పార్వతి, ఎఒ ప్రవీణ్, మండల వ్యవసాయ శాఖాధికారి హరిప్రసాద్‌లు గ్రామంలోని మొక్కజొన్న, సెనగ, మినుము పంటలను పరిశీలించారు. మొక్కజొన్నలో ధాతు లోపాలు గమనించడం జరిగింది. దీని నివారణకు 19.19.19 ఎకరాకు ఒక కిలో, ఫార్ములా 4 ఎకరాకు 400 గ్రాముల చొప్పుఉన పిచికారి చేయాలని సూచించారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు యమామెక్తిట్టిన్ బెంజయోట్ 80గ్రాములు/ లేదా స్పైనో సైడ్ 60 ఎం.ఎల్ చొప్పున ఎకరాకు పిచికారి చేయాలని సూచించారు. అధికారుల సూచనలు పాటించి పైరును కాపాడుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వి.వేణుగోపాల్, బి.రామారావు, రైతులు పాల్గొన్నారు.



నాదెండ్ల మండలంలోని సాతులూరులో పంటను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు



క్విజ్ విజేతకు ఉపాధ్యాయుల అభినందన

ప్రజాశక్తి - చిలకలూరిపేట

గణిత క్విజ్ పోటీలలో మూడవ బహుమతి సాధించిన పసుమర్రుకు చెందిన శ్రీ మద్ది కామయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని తన్నీరు హిమ బిందుకు శుక్రవారం నగదు బహుమతిని అందజేసినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మహమ్మద్ యాసిన్ తెలిపారు. నరసరావుపేటలో గత శనివారం చదివిద్దాం ట్రస్ట్, నార్త్ అమెరికా తెలుగు అసోసి యేషన్(నాటా) ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఈ క్విజ్ పోటీలు నిర్వహించారు. రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు, పల్నాడు జిల్లా కలెక్టర్ లోద్దేటి శివశంకర్ నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా నగదు బహుమతి అందుకున్నట్లు చెప్పారు. ఈ విద్యార్థిని అభినందిస్తూ కౌన్సిలర్ జాలాది సుబ్బారావు రూ.5 వేల నగదు బహుమతిని, పాఠశాల ఉపా ధ్యాయులు విద్యార్థిని అభినందిస్తూ ఒక జ్ఞాపికను అందజేసినట్లు తెలిపారు.



పదో తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్స్, పుస్తకాలు

ప్రజాశక్తి-నూజెండ్ల

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గంగినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల సంఘం తరపున పదవ తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్స్, పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఏపీ మోడల్ స్కూల్, కేజీబీవీ విద్యాలయాలకు సంబంధించిన రెండు వందల అరవై మంది విద్యార్థులకు రూ.15,000 రూపాయల విలువచేసే మోడల్ పేపర్స్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గంగినేని ఫౌండేషన్ వ్యవస్థాపకులు గంగినేని రాఘవ, ప్రధానోపాధ్యాయులు అన్నపూర్ణమ్మ, అరిగెల కుమార్, కాజా రమేష్, గంగినేని వీరయ్య, ఉపా ధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ వాచ్‌మెన్‌లకు సెలవులు ఇవ్వండి

ఎపి మోడల్ స్కూల్స్ అటెండర్స్, వాచ్‌మెన్ వెల్ఫేర్ అసోసియేషన్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

రాష్ట్రంలోని ఎపి మోడల్ స్కూల్ లలో వాచ్‌మెన్‌లకు వారాంతర సెలవులు ఇవ్వాలని ఎపి మోడల్ స్కూల్స్ అటెండర్స్, వాచ్‌మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు చంద్రశేఖర్, అమరేంద్రనాథ్ డిమాండ్ చేశారు.ఈ మేరకు ఎపి మోడల్ స్కూల్ జాయింట్ డైరెక్టర్ కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సెలవు దినాలను అటెండర్లకు వర్తింపజేసిన విధంగానే వాచ్‌మెన్‌లకు వర్తింపజేయాలని కోరారు. ఒక వాచ్‌మెన్ ప్రతిరోజు సాయంత్రం నాలుగు గంటల నుండి మరుసటి రోజు ఉదయం 9 గంటల వరకు డ్యూటీలో ఉంటారని, మరో వాచ్‌మెన్ 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అటెండర్లతో సమానంగా వారు కూడా విధులు నిర్వహిస్తున్నారని ఒకే జీవోలో అటెండర్ వాచ్మెన్ అవుట్సోర్సింగ్ ప్రక్రియ ద్వారా పనిచేస్తున్నట్లు తెలిపారు. వారాంతర సెలవు లేకపోవడంతో వాచ్‌మెన్ కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని, వారికి సెలవులు ఇవ్వాలని కోరారు.



ఘనంగా జాతీయ రైతు దినోత్సవాలు

ప్రజాశక్తి-రొంపిచర్ల

మండలంలో గోగులపాడులో శుక్రవారం జాతీయ రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆ గ్రామంలో వ్యవసాయ శాఖ, పారదీప్ పాస్పేట్ ఎరువుల కంపెనీ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి విజయభాస్కర్ రైతులకు మిర్చి, మొక్కజొన్న పంటల సాగు పై అవగాహన కలిగించారు. ఆ గ్రామానికి చెందిన కొంతమంది ఆదర్శ రైతులను సన్మానించారు. అనంతరం ఆ కంపెనీ వారి నూతన ఉత్పత్తి నవశక్తిని రైతుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆ కంెఎనీ ప్రతినిధులు రవిచంద్ర, రామాంజనేయులు, ప్రభు, రవీంద్రనాథ్, వెంకట్రావు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. **యడ్లపాడు:** జాతీయ రైతు దినోత్సవం సంద ర్భంగా చిలకలూరిపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో మండలం లోని పంట పొలాలను సందర్శించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి టి రమేష్, రైతులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఎపి పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ల అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వేమారెడ్డి

ప్రజాశక్తి-రొంపిచర్ల



మండలంలో మాచవరం గ్రామానికి చెందిన దుద్దుకుంట వేమారెడ్డి ఆంధ్ర ప్రదేశ్ పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ల అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి గా నియమితులయ్యారు. విజయవాడలో శుక్రవారం జరిగిన అసోసియేషన్ సమావేశంలో తనను ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమిం చారని వేమారెడ్డి తెలిపారు. తన నియామకానికి సహకరించిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ అభివృద్ధికి,ఉద్యోగుల సమస్యలపై నిరంతరంగా పోరాటం చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా పలువురు అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ వేమారెడ్డిని అభినందించారు.

లింగంగుంట్లలో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - పెదకూరపాడు

భారాల ప్రభుత్వాన్ని పారద్రోలాలని టిడిపి నాయకులు కోరారు. నిత్యావసర వస్తువులు ధరలను విపరీతంగా పెంచిన ఏకైక ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అన్నారు. మండలంలోని లింగంగుంట్లలో ఇదేం కర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షులు ఆర్తిమల్ల రమేష్, గ్రామ అధ్యక్షులు మురళి గంగినేని లీలావతి, గంగినేని చిన్న, వడ్లమూడి వెంకటేశ్వర్లు, నూతక్కి రమేష్, బోడపాటి సుకుమార్, ఎలమంచిలి అరుణ, నూతక్కి బ్రహ్మేశ్వరి, నూతక్కి ప్రభాకర్ పాల్గొన్నారు.

బీఎస్పీ నూతన కార్యవర్గం ఎంపిక

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ నూతన కార్యవర్గాన్నిఎంపిక చేసినట్లు పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి నేరెళ్ళ రాజు, అధ్యక్షులు బుదాల బాబురావు శుక్రవారం ఒక ప్రక టనలో తెలిపారు. నియోజకవర్గ కన్వీనర్లు గా స్థానిక యువ న్యాయవాది బొక్క సంగీతరావు, పెరుపోగు నవీన్ బాబు, నియోజకవర్గ అధ్యక్షులుగా చెందిన గుజ్జర్లపుడి కస్తూరి నియమితులయ్యారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు జి.స్టాండ్లి, పి.నాగేంద్రబాబు, డాక్టర్ ఎ.ఎన్.ఆర్ జక్కం, రావెల విజయకుమార్ పాల్గొన్నారు.

35 ఏళ్ల యువకునికి గుండెపోటు

ప్రజాశక్తి - ముప్పాళ్ల



గుండెపోటుతో 35 ఏళ్ల యువకుడు మృతి చెందిన ఘటన మండల కేంద్రమైన ముప్పాళ్లలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన నాము శివనాగేశ్వరరావు గత కొంతకాలంగా సత్తెనపల్లిలోని చిన్న ఫ్యాన్సీ దుకాణం నిర్వ హిస్తున్నాడు. ఈ క్రమంలో కొన్ని రోజుల క్రితం అనికి గుండె పోటు రావడంతో కుటుంబ సభ్యులు గుంటూరు లోని ప్రైవే టు వైద్యశాలలో చేర్పించారు. అనంతరం అత్యవసర చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించగా అక్కడ చికిత్స పొం దుతూ గురువారం మృతి చెందాడు.

విద్యాసంస్థల్లో సెమీ క్రిస్మస్

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సెమీ క్రిస్టమస్ వేడుకలు స్థానిక భవిష్య విద్యా సంస్థల ఆవరణలో శుక్రవారం ఘనంగా జరిగాయి సంఘం. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాస్టర్ పి.రమేష్ క్రీస్తు సందేశాన్ని వినిపించారు బహుశా విద్యా సంస్థల డైరెక్టర్ ఐ శ్రీధర్ సెమి కేకును కట్ చేసారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అందరూ క్రీస్తు చెప్పి నట్లు ప్రేమాఅభిమానంతో జీవనం సాగించాలని అన్నారు విద్యార్థులచే క్రీస్తు గీతాలు ఉపాధ్యాయులచే క్రీస్తు వాక్యాలు చెప్పించడం జరిగింది. ఉమా కళ్యాణి, జులీతా ,విమల, అరుణ, రాజేశ్వరి, సాగర్ బాబు, పవిత్ర సౌదా, ప్రేమ కుమార్, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక నరసరావుపేట రోడ్డులోని గీతమ్స్ హైస్కూల్ నందు సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి హాజరై క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు, ప్రిన్సిపల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.స్థానిక తిమ్మాయపాలెం రోడ్డులోని భాష్యం స్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల కరస్పాండెంట్, డైరెక్టర్ పోకూరి శ్రీనివాస రావు హాజరయ్యారు. ముందుగా చిన్నారులు శాంతా క్లాస్ వేషయ ధారణలతో అలరించారు. అనంతరం వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించి నృత్యాలు చేశారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసరావు మాట్లాడారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి చిన్నారులకు పంచిపెట్టారు. స్థానిక నిర్మల బాలిక ఉన్నత పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థినీలు క్రీస్తు జనన నాటకము ప్రదర్శించి సభికులను ఆకట్టుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పట్టణానికి చెందిన వ్యాపారవేత్త గ్రంధి సాంబశివరావు, ఆయన భార్య ి పాల్గొని 40మంది పేద విద్యార్థినులకు నూతన వస్త్రములు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాంబశివరావు దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నిర్మల బాలిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని సిస్టర్ సిద్ధార్థి, సుపీరియర్ సిస్టర్ క్యాస్పర్ సిస్టర్ సెలీనా పాల్గొన్నారు.



భవిష్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో ..

పాఠశాలకు వంట సామగ్రి వితరణ

ప్రజాశక్తి-అమరావతి

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని జూపూడి మండల పరిషత్ ప్రాథమిక స్పెషల్ పాఠశాలకు స్థానిక ఆర్.యం.పి డాక్టర్ శవల శ్యామ్ బాబు వంట సామాగ్రిని వితరణ చేశారు. మధ్యాహ్న భోజనం వండి వడ్డించేందుకు సామానులు కొరత కారణంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీలక్ష్మి డాక్టర్‌ను సంప్రదించగా వెంటనే వంట సామాగ్రిని అందించేందుకు ముందుకొచ్చారు.శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పేరెంట్ కమిటీ చైర్మన్ జనుమాల రాముడు సమక్షంలో ప్రధానోపాధ్యాయు నికి శ్యామ్ బాబు రూ,3,000 విలువ చేసే 50 స్టీల్ గ్లాసులు,ప్లేట్లు,స్టాండ్ అందజేశారు.వితరణ చేయడం పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు, డాక్టర్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని అమరావతి కాలచక్ర కాలనీకి, ఎస్సీ కాలనీకి, బుడగ జంగాలకు గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వందమంది పేదలకు రగ్గులు, దుప్పట్లు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిస్టర్ విన్నరసి మాట్లాడారు.

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
శనివారం 24 డిసెంబర్ 2022

ప్రతిరోజూ వెయ్యి టన్నుల ధాన్యం కొనుగోలుకు చర్యలు

జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో రైతుల నుండి ప్రతి రోజు వెయ్యి టన్నులు మద్ధతు ధరకు ధాన్యం కొనుగోలు చేసేలా వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి వేణుగోపాల్ రెడ్డి, తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మతో కలసి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై తహశీల్దార్లు, యంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్, పంచాయితీరాజ్ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి కోతలు పూర్తయ్యి ధాన్యం రైతుల వద్ద ఉందని, మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాల ద్వారా వెంటనే రైతులు అమ్ముకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. రబీలో ఈ-క్రాప్ బుకింగ్‌ను వెంటనే ప్రారంభించాలన్నారు. పిఎం కిసాన్‌కు సంబంధించి ఈకేవైసీని పూర్తి చేయాలన్నారు.ఇటీవల తుపానుకు నష్టపోయిన పంటల రెమ్యునరేషన్ వివరాలను సోషల్ ఆడిట్ ద్వారా అభ్యంతరాలను స్వీకరించి, డిసెంబర్ 30 నాటికి తుది జాబితాను ప్రచురించాలన్నారు. జనవరి నుండి సామాజిక భద్రత పెన్షన్ రూ.2500ల నుండి రూ.2750లకు పెంచుతున్నందున ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం మండలాల్లో కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. వైయస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫాకు సంబంధించి దరఖాస్తులు ఆన్లైన్ లో అప్లోడు చేసి సక్రమంగా పరిష్కరించాలన్నారు. సమావేశంలో డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, హౌసింగ్ పీడీ సాయినాథ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు, మెప్మా పీడీ వెంకటనారాయణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ఘనంగా సెమీక్రిస్మస్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కుల మతాలకు అతీతంగా క్రిస్మస్‌ను ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి

పేర్కొన్నారు. బృందావన్ గార్డెన్స్‌లోని వైసిపి కార్యాలయంలో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మద్దాళి గిరి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలలో వైసిపి జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్, గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు, నూరి ఫాతిమా, డిప్యూటి మేయర్లు వనమా బాలవజ్రబాబు, షేక్ సజీల, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు మందపాటి శేషగిరిరావు, గుంటూరు అర్బన్ బ్యాంకు డైరెక్టర్ బందా రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి పార్టీ నేతలు, కార్యకర్తల నడుమ సంబరంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు, గీతాలాపనలు జరిగాయి. ఈ వేడుకలలో పార్టీ నేతలు గులాం రసూల్, బార్ కౌన్సిల్ మెంబర్ బ్రహ్మారెడ్డి, లీగల్ సెల్ రాష్ట్ర నేత పోలూరి వెంకటరెడ్డి, కష్ణబలిజ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ కోలా భవాని, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి నూనె ఉమామహేశ్వరరెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, మహిళా విభాగం అధ్యక్షురాలు గనిక జాన్సీ, ఏసీ కాలేజ్ ప్రిన్సిపాల్ కొమ్మాలపాటి మోజస్, ఏసీ లా కాలేజ్ ప్రిన్సిపాల్ గురవయ్య,కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకష్ణ (ఆచారి), అంబేద్కర్, దూపాటి వంశీ తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు: గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జిఎంసి ప్రధాన కార్యాలయంలో శుక్రవారం సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. నగర మేయర్ కావటి శివనాగమనోహర్‌నాయుడు, జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, కెఎస్ లక్ష్మణరావు, ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు, మైనార్టీ సంక్షేమ శాఖ సలహాదారు ఎస్.ఎం.జియావుద్దీన్, మార్కెట్ యార్డు ఛైర్మన్ చంద్రగిరి ఏసురత్నం, డిప్యూటీ మేయర్ షేక్.సజీలా, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి, సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. **భాష్యం విద్యా సంస్థల్లో ..** భాష్యం విద్యా సంస్థల్లో శుక్రవారం సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భాష్యం ఛైర్మన్ భాష్యం రామకృష్ణ విద్యార్థినీ, విద్యార్థులకు సెమీక్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో భాగంగా చిన్నారులకు క్రీస్తు జన్మవృత్తాంతాన్ని సీనియర్ పాస్టర్ రెవరెండ్ ఎం.అబ్రహం లింకన్ తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **సుమేధా స్కూల్లో సెమీక్రిస్మస్:** స్థానిక ఎన్‌జిజిఒ కాలనీలో సుమేధా హైస్కూల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిన్నారి జ్వాలా మినిస్ట్రీస్ అధినేతలు సాదు సుందర్‌సింగ్, వారి సతీమణి జాయస్ మేరీ విచ్చేసి, పపెట్‌షో, మ్యూజిక్‌షోలతో క్రిస్మస్ సందేశాన్ని అందించారు. అలాగే స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడారు. విద్యార్థులు క్రీస్తు జనన నృత్య రూపకాన్ని, పాటలతో అలరించారు.**స్టెమ్ స్కూల్లో :** స్థానిక విద్యానగర్ లోని స్టెమ్ స్కూల్‌లో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా చిన్నారులు పలు రకాల వేషధారణలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ ఫాదర్ భరత్ పాల్గొని విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ దిలీప్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. **ఏసిఎంఇ స్కూల్లో ...** ఏసిఎంఇ స్కూల్లో శుక్రవారం సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ యం.సంధ్యారాణి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పాఠశాల డైరెక్టర్లు ఎన్.సౌగంధ్ కృష్ణ, ఎన్.దీప్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. **చేబ్రోలు:** కొత్తపేటలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో పత్యేక అవసరాలు గలిగిన బాల బాలికల యొక్క విద్యా వనరుల కేంద్రం (భవిత)లో సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయుడు జి.రాజేష్ క్రిస్తు సందేశాన్ని ప్రసంగించారు. అనంతరం చిన్నారుల చేత కేక్‌ను కట్ చేయించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఎం.వినోద్ కుమార్,భవిత ఉపాధ్యాయులు జి.అనురాధ,జి.రాజేష్ విద్యార్థులు పాల్గొన్నారు. **తాడేపల్లి:** క్రిస్మస్ పండుగ సందర్భంగా స్థానిక టిడిపి కార్యాలయంలో పాస్టర్లకు నూతన వస్త్రాలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బిసిసెల్ అధికారి ప్రతినిధి డి.సుందరరావు యాదవ్, బి.శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌కె మస్తాన్‌వలి, వి. భాగ్యలక్ష్మి, టి.భాస్కర్, టి. గోపి తదితరులు పాల్గొన్నారు. **దుగ్గిరాల**:దుగ్గిరాల వ్యవసాయ మార్కెటింగ్ యాడ్లో శుక్రవారం సెమీ క్రిస్టమస్ వేడుకల్లో జెడ్పిటిసి మేకతోటి అరుణ, యార్డు చైర్మన్ షేక్ బాజీలె సెమీ క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్నారు. పాస్టర్ జకారియా క్రిస్తుసందేశాన్ని చెప్పారు. యాడ్ సెలక్షన్ గ్రేట్ సెక్రెటరీ ఎన్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఉప్పల శ్రీనివాసరావు, దుగ్గిరాల సర్పంచ్ మెగావత్ కుషిబాయ్, వెంకటేశ్వర నాయక్, కంఠంరాజు కొండూరు సర్పంచ్ ఉన్నం ఝాన్సీ పాల్గొన్నారు. **తాడేపల్లి రూరల్:** ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లిలో ఆంధ్ర యువంజలికల్ లూథరన్ చర్చ్ పాస్టర్.డి. రూబేను ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పంపిన క్రిస్మస్ కానుకను (నూతన వస్త్రాలు, క్యాలెండర్‌తో కూడిన సంచిని) టిడిపి తాడేపల్లి మండల అధ్యక్షులు అమర సుబ్బారావు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామఅధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు, గ్రామ ప్రధాన కార్యదర్శి బిరుదు గడ్డ రమేష్, సీనియర్ నాయకులు కోలాంటి మహేష్, ఎస్సీ సెల్ నాయకులు ఎం.అబ్రహం, క్రిస్టియన్ సెల్ నాయకులు కె. మాణిక్యాలరావు,తదితరులు పాల్గొన్నారు. **మంగళగిరి:**స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లో క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్మకార కార్మికులకు, కాటికాపర్లకు పట్టణములగల కొమ్మారెడ్డి సేవాసమితి ఆధ్వర్యంలో శుక్రవారం నూతన వస్త్రాలు, కూరగాయల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షులు కే నాని, కే దుర్గాప్రసాద్, పాస్టర్ కే రవి, షేక్ మున్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.**మేడికొండూరు :** మండలంలోని పేరేచర్ల యాపిల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూలో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. మోరపాకుల అజయ్ కుమార్ క్రిస్టమస్ కేకును కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ యేసు రత్నం, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

యూనివర్సల్ ఇంజనీరింగ్ కళాశాలలో....

మండలంలోని పేరేచర్ల నరసరావుపేట రోడ్‌లోని డోకిపర్రు యూనివర్సల్ ఇంజనీరింగ్ కళాశాలలో సెమీ క్రిస్మస్ వేడుక శుక్రవారం ఘనంగా జరిగింది. కళాశాల కరస్పాండెంట్ సెక్రెటరీ ఫాదర్ ఫాతిమా మర్రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ కేశవరెడ్డి, పలువురా జ్ఞాపక సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.**పొన్నూరు:** పొన్నూరు పట్టణ సెయింట్ థామస్ కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో సెమీ క్రిస్టమస్ సందర్భంగా విద్యార్థులు భారీ ర్యాలీ చేశారు. పొన్నూరు ఐలాండ్ సెంటర్లో విద్యార్థులు నృత్య ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి రుద్రపాటి శోభాచంద్ పాల్గొన్నారు. డిసెంబర్1,2,3,తేదీల్లో జరిగిన జాతీయస్థాయి పోటీలలో టి. అభిషేక్,బి. హేమ భాను గణేష్, 9వ తరగతి విద్యార్థులు సిల్వర్ మెడల్స్ రుద్రపాటి శోభా చంద్ అందించారు . సెయింట్ థామస్ కేరళ స్కూల్ డైరెక్టర్ పీడీ థామస్,ప్రిన్సిపాల్ రోస్ థామస్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. **పెదనందిపాడు (కాకుమాను):** కాకుమాను మండల పరిధిలోని అప్పాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గేరా మోహనరావు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథిగా పాల్గన్న మండల విద్యాశాఖాధికారి కెనడీ మాట్లాడుతూ పజలందరూ శాంతి, సుఖ సంతోషాలతో క్రిస్మస్ పండుగ జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. అప్పాపురం గ్రామ సర్పంచ్ పి.ఆచారి, ఉపాధ్యాయని మహమ్మద్ షహనాజ్ బేగం, తల్లిదండ్రుల కమిటీ చైర్ పర్సన్ డి. సుప్రియ, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు. **తెనాలి:** పట్టణానికి చెందిన గాడ్స్ గిఫ్ట్ సంస్థ ఆధ్వర్యంలో మారీసు పేటలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్టమస్ వేడుకలలో మాజీ మంత్రులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, నక్కా ఆనందబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన వస్త్రాలను పేదలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్రిస్టియన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల మాని, దైవ సేవకులు, సంస్థ ప్రతినిధులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. **ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ..**నవ దళిత క్రైస్తవ పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు, వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు సుద్దపల్లి నాగరాజు ఆధ్వర్యంలో స్థానిక ఆర్టిసి బస్టాండ్ కూడలిలో ఏర్పాటు చేసిన ఐక్య గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ కత్తెర హెని క్రిస్టినా, సురేష్ కుమార్ దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు



గుంటూరు


దుగ్గిరాల


మేడికొండూరు


కుంచనపల్లి

చెత్త పన్ను రద్దు కోసం కరపత్రాల ప్రచారం

ప్రజాశక్తి-తాడేపల్లి

ఎంటిఎంసి పరిధిలోని తాడేపల్లిలో చెత్త పన్ను వసూలు నిలుపుదల చేయాలని సుందరయ్యనగర్‌లో శుక్రవారం సిపిఎం నాయకులు కరపత్రాల పంపిణీ చేశారు. చెత్తపన్ను వసూలు నిలుపుదల చేయకుంటే బాధితులతో కలిసి ఉద్యమిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కె.కరుణాకర్‌రావు. వి.రామారావు పి.రామచంద్రరావు, సిహెచ్ భుజంగరావు, వి.చంద్రశేఖర్, ఎస్‌కె బాషా, ఎస్.రమణరావు, దుర్గారావు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్:

ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరంలో రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ఆధ్వర్యంలో మణిపాల్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ తాడేపల్లి అధ్యక్షులు మున్నంగి వివేకానంద రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 24వ తేదీన శనివారం ఉదయం 9 గంటల నుండి రెండు గంటల వరకు వడ్డేశ్వరం ఎంపియుపి స్కూల్‌లో ఉచిత వైద్య శిబిరం ఉంటుందన్నారు. కేన్సర్, గుండె, జనరల్ మెడిసిన్ చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు. కేన్సర్ స్క్రీనింగ్ టెస్టులు రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి వారి పరిరక్షణలో జరుగుతాయన్నారు ఉచితంగా బీపీ, షుగర్, గుండెకు సంబంధించిన ఈసీజీ పరీక్ష చేసి, జనరల్ మెడిసిన్ డాక్టర్‌చే అందజేయనన్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దోమల నియంత్రణకు ఫ్రై డే.. డ్రై డే

ప్రజాశక్తి-తెనాలి

దోమల నివారణకు ఫ్రైడే ను డ్రై డే గా పాటించాలని మున్సిపల్ ఆరోగ్యాధికారిణి డాక్టర్ కె.హెచ్ నిర్మల అన్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖ, జిల్లా మలేరియా అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక చంద్రబాబునాయుడు కాలనీలో శుక్రవారం డ్రైడే పై అవగాహన కల్పించారు. దోమల నియంత్రణకు తొలుతు మురుగు కాల్వల్లో ఆయిల్ బాల్స్ , బ్లీచింగ్ చల్లించారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదానశీం, శానిటరి ఇన్‌స్పెక్టర్ ఎ.రామచంద్రరావు, బాజి హుస్సేన్, శానిటరి సెక్రటరీలు జయరావు, టి.లక్ష్మీప్రసన్న, అసిస్టెంట్ మలేరియా అధికారి వంగల పున్నారెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ ఉమాకాంత్, పైలేరియా విభాగం సీనియర్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనరసయ్య, సూపర్‌వైజర్లు టి.సైదులు, శ్రీనివాసరావు, వై.నవీన్‌కుమార్, పాల్గొన్నారు.

'పోలీసు అధికారుల సహకారంతోనే దాడులు'

ప్రజాశక్తి -పొన్నూరు రూరల్

పోలీసు అధికారుల సహకారంతోనే పల్నాడులో దాడులు జరుగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే దూళిపాల నరేంద్ర కుమార్ ఆరోపించారు. మండలంలోని చింతలపూడిలో నరేంద్ర కుమార్ తన నివాసంలో శుక్రవారం మీడియాతో మాటాడుతూ . అధికార పార్టీ నేతలు చుట్టుపక్కల గ్రామాల నుంచి జనాలు తెచ్చి ప్రతిపక్ష పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడులు చేస్తుంటే పోలీసులు చోద్యం చూసారని చెప్పారు. కార్లను, ఇళ్లను ద్వంసం చేయడం, మనుషులపై దాడి చేయడం, ఇళ్లలో లాకర్లు పగలగొట్టి బంగారం, డబ్బులు లూటీ చేయడం చిన్న చిన్న సంఘటనలుగా పల్నాడు ఎస్పీకి కనిపిస్తున్నాయని అన్నారు. రాజ్యాంగ పరిరక్షకుడుగా పోలీస్ విధుల్లో ఉన్న ఎస్పీ అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. నిర్బంధాలకు వ్యతిరేకంగా పోరాడుతామని తమ కార్యకర్తలకు అండగా నిలిచి,పార్టీ నాయకులను, కార్యకర్తలను కాపాడుకోంటామని నరేంద్ర కుమార్ చెప్పారు.

దూళిపాళ్ల నరేంద్ర హౌస్ అరెస్ట్

పొన్నూరు మాజీ ఎమ్మెల్యే సంగం డైరీ చైర్మన్ దూళిపాల నరేంద్ర కుమార్ ఇంటి వద్ద భారీగా పోలీసులు మోహరించారు. టిడిపి నాయకుల పిలుపుమేరకు మాచర్ల వెళ్లేందుకు సిద్ధమవుతున్న నరేంద్రను ముందస్తుగా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. పొన్నూరు మండలం చింతలపూడి గ్రామంలో నరేంద్ర ఇంటి వద్ద భారీ సంఖ్యలో పోలీసులు చేరుకొని నరేంద్ర కుమార్‌ను గృహ నిర్బంధం చేశారు.

జీతం అక్కడ.. విధులు ఇక్కడ..!

పాఠశాలకు వెళ్లాల్సిన ఉపాధ్యాయునితో ఆఫీసు పనులు



ప్రజాశక్తి-గుంటూరు

ఉపాధ్యాయులను బోధనేతర పనుల్లో ఉంచకూడదని విద్యాశాఖ ఉన్నతాధికారుల నుండి స్పష్టమైన ఉత్తర్వులున్నా జిల్లాలో కొందరు అధికారులు మాత్రం డిప్యుటేషన్ విధుల కోసం కొత్త పద్ధతులు అనుసరిస్తున్నారు. అధికారికంగా ఎలాంటి ఉత్తర్వులూ లేకపోవటంతో అనధికారికంగా కార్యాలయ పనులు చేయించుకుంటున్నారనే విమర్శలు వస్తున్నాయి. దీంతో పాఠశాలలో బోధించటానికి ఉపాధ్యాయులు లేరని, తమకు ఉపాధ్యాయుడిని కేటాయించాలని కోరుతూ పెదకాకాని మండలం, దేవరాయబొట్లపాలెం గ్రామ విద్యా కమిటీ వారు సదరు ఉపాధ్యాయుడు, విద్యాశాఖ అధికారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. సదరు ఫిర్యాదు ప్రకారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులకుగాను ఒక్కరే పాఠశాలకు వస్తున్నారు. మరొక పాధ్యాయుడు డిసెంబర్ 1 నుండి ఆన్‌డ్యూటీపై డిఇఒ కార్యాలయంలోని, ఉప విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఉంటూ, కార్యాలయ పనులు చక్కబెడుతున్నారు. ఉపాధ్యాయుల బిల్లుల మంజూరు, కంప్యూటర్ పనులు చేస్తున్నట్లు తెలిసింది. అంతే కాకుండా ప్రైవేటు యాజమాన్యాల నుండి వసూళ్లు చేసి, పై అధికారులకు ఇస్తున్నారనే ఆరోపణలూ వస్తున్నాయి. సదరు ఉపాధ్యాయుడు సుమారు ఏడాదిగా అప్పుడప్పుడూ అనధికారిక విధులు నిర్వహిస్తున్నారని, ఈనెల 1వ తేదీ నుండి పాఠశాలకు వెళ్లటం పూర్తిగా మానివేశారని తెలిసింది. క్షేత్రస్థాయిలో తప్పులను సరిచేయాల్సిన అధికారులే ఇటువంటి వాటిని ప్రోత్సహించటం విమర్శలకు తావిస్తోంది. దీనిపై డిప్యూటీ డిఇఒ వివరణ కోసం ప్రయత్నించగా స్పందించలేదు.


సమావేశంలో మాట్లాడుతున్న పాశం రామారావు

నీటి మీటర్లు వద్దేవద్దు

- కేంద్ర విధానాలనే అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

ప్రజాశక్తి - తాడేపల్లి

మున్సిపల్ కార్పొరేషన్‌లో నీటికి మీటర్లు పెట్టి డబ్బులు వసూలు చేసే చర్యలను నిలిపేయాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు డిమాండ్ చేశారు. స్థానిక మేకా అమరారెడ్డి భవన్‌లో సిపిఎం రూరల్ కమిటీ సమావేశం కె.వెంకటేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించగా రామారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి తెచ్చిన సంస్కరణల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ఉత్సాహంగా ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని, చెత్తపన్ను వసూలు, నీటికి మీటర్లు, ఆస్తి పన్ను పెంపుదల అందులో భాగమేనని విమర్శించారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న ఉద్యోగులు, సాధారణ ప్రజానీకంపై నిర్బంధాలకు పూనుకుంటోందని, ప్రజాస్వామ్యంలో ఇది తగదని అన్నారు. నెలలో సగం రోజులు గడిచినా ఉద్యోగులందరికీ ఇప్పటికీ జీతాలు ఇవ్వకపోవడం రాష్ట్ర ప్రభుత్వం దివాళాకోరుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రో, వంటగ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మతోన్మాద, విచ్ఛిన్నక విధానలు అవలంబిస్తున్న బిజెపిపై రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి నోరుమెదపడం లేదని అన్నారు. విభజన హామీలు, ప్రత్యేకహోదాపై రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపిపై ఇరు పార్టీలు మెతకవైఖరి రాష్ట్రానికి ద్రోహమేనన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ ఇటీవల అధిక వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిమారం ఇవ్వాలని, అధికారులు సత్వరమే పొలాలను పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేయాలని కోరారు. తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా సంక్రాంతి సందర్భంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆటలపోటీల నిర్వహణకు సమావేశంలో తీర్మానించారు. సమావేశంలో రూరల్ కార్యదర్శి డి.వెంకటరెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

సహజ ప్రసవాలు జరిగేలా చూడండి : పల్నాడు కలెక్టర్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రభుత్వాస్పత్రుల్లో సహజ ప్రసవాలు జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఆదేశించారు.



వైద్యారోగ్యశాఖ, ఐసిడిఎస్ అధికారులతో శుక్రవారం నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ హైరిస్క్ ఉన్న గర్భిణులను గుర్తించి అవసరమైన చికిత్సలు అందించాలన్నారు. రక్తహీనత అధికంగా ఉన్న వారిని గుర్తించి ప్రసవ సమయానికి కంటే ముందుగానే ఆస్పత్రిలో చేర్పించాలని, మాతా శిశు సంరక్షణ (మదర్ అండ్ చైల్డ్ ప్రొటెక్షన్) కార్డులు అందరికీ అందేలా చూడాలని చెప్పారు. గర్భిణులు, బాలింతలకు అంగన్వాడీల ద్వారా అందించాల్సిన పౌష్టికాహారాన్ని సకాలంలో అందించాలన్నారు.

సిఎఫ్ఎంఎస్ హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయండి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు కలెక్టరేట్ ప్రాంగణంలోని జిల్లా ఖజానా కార్యాలయంలో వార్షిక తనిఖీ కోసం శుక్రవారం వచ్చిన ఉప సంచాలకులు జీవీఎస్ తిరుపతిరాజును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు కలిశారు. ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలపై వినతిపత్రం అందచేశారు. ఖజానా కార్యాలయంలో సిఎఫ్ఎంఎస్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, నాల్గవ తరగతి ఉద్యోగుల భవిష్యనిధి యాన్యువల్ స్లిప్పులను ఆన్‌లైన్‌లో ఉంచాలని, పెన్షనర్ల యాన్యువల్ వెరిఫికేషన్ సర్టిఫికెట్ చేయునప్పుడు బయోమెట్రిక్ పనిచేయకపోతే ఐరిస్ ద్వారా ఉపయోగించుకునేలా ఏర్పాటు చేయాలని కోరారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న బిల్లుల మానిటరింగ్ స్టేటస్ కోసం ప్రత్యేక భాగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ఖజానా కార్యాలయంలో గత 25 ఏళ్లుగా


తిరుపతిరాజుకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

పెండింగ్‌లో ఉన్న డిసిప్లినరీ ప్రొసీడింగ్స్ కేసులపై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన ఖజానా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఏపీజిఈఏ జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కెవిఎస్ శివారెడ్డి, సంయుక్త కార్యదర్శి కోట సాహెబ్, నగర అధ్యక్షులు వై.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు 10 వేల కిలోల గంజాయి దహనంపై

ఫైరింగ్ రేంజ్ కేంద్రంలో డిఐజి పరిశీలన

ప్రజాశక్తి- మేడికొండూరు

మండలంలోని పేరేచర్ల కైలాసగిరి సమీపంలోని పోలీస్ ఫైరింగ్ రేంజ్ ప్రాంతాన్ని డిఐజి త్రివిక్రవర్మ శుక్రవారం పరిశీలించారు. పలు జిల్లాల్లో పట్టుబడ్డ గంజాయిని తగలబెట్టేందుకు ప్రాంతాన్ని పరిశీలించారు. రూ.2 కోట్ల విలువ చేసే సుమారు 10 వేల కిలోల గంజాయిని శనివారం దహనం చేయనున్నట్లు తెలిసింది. పరిశీలనలో ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్, ఎఎస్‌పిలు, డీఎస్పీలు, సిఐలు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న డిఇఒ శైలజ

సిబిఎస్ఇ సిలబస్ అమలుపై సంఘాల నాయకులతో వర్క్‌షాప్

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్రంలో 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు ఇంగ్లీష్, గణితం, సైన్సు సంభందించి ఎన్‌సిఇఆర్‌టి సిలబస్ అమలుపై గుర్తింపు పొందిన ఉమ్మడి గుంటూరు జిల్లా ఉపాధ్యాయ సంఘాల నాయకులతో శుక్రవారం స్థానిక పరీక్షా భవన్‌లో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ మాట్లాడుతూ నూతన సిలబస్‌పై నాయకుల అభిప్రాయాన్ని తీసుకున్నారు. నాయకుల అభిప్రాయాలను రాష్ట్ర విద్యా శిక్షణా సంస్థ డైరెక్టర్‌కు పంపిస్తామన్నారు. సమావేశానికి జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ, పల్నాడు జిల్లా విద్యాశాఖాధికారి వెంకటప్పయ్య, ఉర్దూ రేంజ్ డిఐ ఎమ్‌డి ఖాసిం, డైట్ ఆధ్యాపకులు డాక్టర్ కె.ప్రసాద్, టి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. సుమారు 20 మంది ఉపాధ్యాయ సంఘాల వారు పాల్గొనగా సమన్వయకర్తగా జిల్లా విద్యా శిక్షణా సంస్థ- బోయపాలెం ప్రిన్సిపాల్ సుభాని వ్యవహరించారు.

నగర శుభ్రతలో ప్రజలు భాగస్వాములు కావాలి

స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాలీ, మానవహారంలో ప్రజాప్రతినిధులు, అధికారులు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరాన్ని స్వచ్ఛ, ఆరోగ్య నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి కోరారు. శుక్రవారం కలెక్టరేట్ వద్ద జిఎంసి ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాలీ, మానవహారం నిర్వహించగా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, ఎమ్మెల్యే మద్దాళి గిరిధరరావు, నగర ఇన్‌ఛార్జి కమిషనర్ పెద్ది రోజా పాల్గొన్నారు. కలెక్టరేట్ నుండి నాజ్ సెంటర్ వరకు జరిగిన ఈ ర్యాలీలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో గుంటూరు నగరాన్ని మొదటి స్థానంలో నిలబెట్టేందుకు జిఎంసి ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. దేశంలోనే స్వచ్ఛ నగరంగా అగ్ర స్థానంలో నిలబెట్టడంలో ప్రజల భాగస్వామ్యం కీలకమన్నారు. ప్రతి నగరం, పట్టణం పరిశుభ్ర నగరంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం క్లాప్ (క్లీన్ ఆంధ్రప్రదేశ్) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నగరాలను కాలుష్య రహితంగా ఆరోగ్య నగరాలుగా ఏర్పాటు చేసుకోవడం ఇందులో ప్రధాన ఉద్దేశమన్నారు. మేయర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్, జగనన్న స్వచ్ఛ సంకల్పం, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా క్లీన్ గుంటూరు కోసం ప్రజల్లో అవగాహన కల్పించడానికి నగరపాలక సంస్థ ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులతో పాటు ప్రజలు కూడా భాగస్వాములైతేనే స్వచ్ఛ నగర సాధన తేలిక అవుతుందన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో గుంటూరు నగరాన్ని మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రజలు భాగస్వామ్యులై ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు వనమా బాలవజ్రబాబు, షేక్ సజీలా, డిప్యూటీ కమిషనర్లు శ్రీనివాసరావు, టి.వెంకటకృష్ణయ్య, ఎస్ఇ భాస్కర్, సిటి ప్లానర్ మూర్తి పాల్గొన్నారు.


ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్, మేయర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే తదితరులు